302668

ఆంధ్ర గ్రంథమాల ప్రచురణలు
టామ్ కాయక్ (పిల్లలకథల) రు 2—00
విచిత్ర వ్యక్తి „ 1—50
మనిషిలో మనిషి „ 1—25
మహావీరుడు (నిర్మలామని చరిత్ర) 0—75
పైకు కొద్దిగా మన్నుకు త్రిరపడుట
పాకెంగు, పోస్టేజి, రిజిస్ట్రేషనుకు పత్రికకు ఇత్యాదులుగా పంపవలసినవో, దగ్గరి రైల్వే స్టేషనుకు తూగుచేయగలరు.)
మేనేజరు. ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు—1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 330

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు,
ఆలమూరు పోస్టు. తూర్పు గోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్. మద్రాసు-3.

విజయవాడ సోమవారం 6-3-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి


శ్రీ పి తిమ్మారెడ్డి

శ్రీ వి. బి రాజు

శ్రీ తోట రామస్వామి


శ్రీ తాళ్లపల్లి వీరరాఘవులు

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

శ్రీ జె వి నరసింగరావు

14 మంది మంత్రులతో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణం

మంత్రులుగా చెన్నారెడ్డి, తిమ్మారెడ్డి, తోట, వి.బి., రాఘవులు, జె.వి., లక్ష్మణ్

సహాయ మంత్రులుగా నరసింహారావు, గురుమూర్తి, చెంచురామానాయుడు, విజయభాస్కరరెడ్డి, రామలింగరాజు, సిద్దారెడ్డి

శ్రీ పి వి నరసింహారావు

శ్రీ బి వి గురుమూర్తి

శ్రీ ఎన్. చెంచురామానాయుడు

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి

ఉభయ సభల సమావేశం

20న గవర్నర్ ప్రసంగం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, మార్చి 5— ఉభయ సభల సమావేశంలో గవర్నరు శ్రీ పట్టం తాణుప్పిళ్లై ఈ 20 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రసంగిస్తారు.

కొత్తగా ఏర్పాటు అయిన శాసన సభ మార్చి 18 వ తేదీన ప్రారంభమవుతుంది. ఆ రోజున సభ్యులచేత ప్రమాణ స్వీకారం తీసుకోవటం జరుగుతుంది.

మొదట సభాపతి ఎన్నిక మార్చి 20 వ తేదీన జరుగుతుంది.

23 వ తేదీన బడ్జెట్ ప్రవేశపెడుతుంది. గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతుంది. తాత్కాలిక వద్దులను ఆమోదిస్తారు.

చెరుకుసెస్సు ఆర్డినెన్స్ స్థానే బిల్లు ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

ఉభయ సభల సమావేశాలు మార్చి 31 వ తేదీవరకూ కొనసాగుతాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఢిల్లీనుంచి రాగానే గవర్నర్‌తో ముఖ్యమంత్రి

శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాలోచనలు

సోమవారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు మార్చి 5

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా 13 మంది సభ్యులుగల కాంగ్రెస్ మంత్రి వర్గం రేపు మధ్యాహ్నం రాజభవన్‌లో అధికార ప్రమాణ స్వీకారం చేస్తుంది

మంత్రులలో కేబినెట్ హోదాగల మంత్రులు ఏడుగురు సహాయ మంత్రులు ఆరుగురు వున్నారు.

కేబినెట్ హోదాగల మంత్రులు ఏడుగురు—

(1) డాక్టర్ మర్రి చెన్నారెడ్డి (2) శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి (3) శ్రీ వలూరి బసవరాజు (4) శ్రీ తోట రామస్వామి (5) శ్రీ తాళ్లపల్లి వీరరాఘవులు (6) శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (7) శ్రీ జె వి నరసింగ రావు

సహాయమంత్రులు ఆరుగురు

(1) శ్రీ పి. వి నరసింహారావు (2) శ్రీ బి వి గురుమూర్తి (3) శ్రీ ఎల్లమోతు చెంచురామానాయుడు (4) శ్రీ కె విజయభాస్కరరెడ్డి (5) శ్రీ రుద్రరాజు రామలింగరాజు (6) శ్రీ శీలం సిద్దారెడ్డి.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షునితోను, ప్రధాన మంత్రితోను సమాలోచనలు జరిపిన అనంతరం ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చిన వెంటనే గవర్నర్‌ను కలుసుకొని సమాలోచనలు జరిపారు.

ముఖ్యమంత్రి వివేకులతో మాట్లాడుతూ ఒక ముస్సింతో సహా మరి కొందరిని కూడా తర్వాత మంత్రి వర్గంలో చేర్చడం జరుగుతుందన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి విమానాశ్రయం నుంచి నేరుగా రాజభవన్‌కు వెళ్లి గవర్నర్‌తో సమాలోచనలు చేశారు.

ఈ బాబితాలో ప్రత్యర్థి వర్గం వారికి ఎవరికీ స్థానం లభించలేదు.

ముగ్గురు ప్రత్యర్థి వర్గం మంత్రులు శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీ ఎ. బలరామ రెడ్డి, శ్రీమతి సదాలక్ష్మి గార్లు ఎన్నికలలో ఓడిపోయినందువల్ల, ఇంతకు ముందే రాజీనామాలు చేశారు.

పాత మంత్రివర్గంలోని ఈ క్రింది ప్రత్యర్థి వర్గం మంత్రులకు కొత్త మంత్రి వర్గంలో స్థానం లభించలేదు. శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎస్. కామేశ్వరరెడ్డి, డాక్టర్ ఎం. ఎస్. అక్కిరాజు రమయ్య, శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ శివరాజప్రసాద్, శ్రీ ఎం. ఎల్. అప్పారావు.

మంత్రి వర్గంలో కొత్తగా ప్రవేశించారు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి, పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు, మాజీ మంత్రులు శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజును, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం శ్రీ మొరార్జీ దేశాయ్‌ను కలుసుకొన్నారు.

శ్రీ దామోదరం సంజీవయ్య మరి కొద్ది గంటలలో ఢిల్లీలో బయలుదేరుతారు.

ముఖ్యమంత్రికి బేగంపేట విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం లభించింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు మధ్యాహ్నం 1—55 కు ప్రమాణస్వీకారం చేస్తారు. ఎంపిక అయిన మంత్రులు రెండు గంటలకు ప్రమాణ స్వీకారంచేస్తారు. మంత్రివర్గంనిర్మాణం గురించిన ప్రకటన జరిగిన వెంటనే విలేకరులు నిత్యార్థి వర్గం మంత్రి శ్రీ పి. సి. సుబ్బా

(మిగతా 3 వ పేజీలో)


శ్రీ శీలం సిద్దారెడ్డి

రాజస్థాన్ గవర్నర్ నిర్ణయానికి ప్రతిపక్షాల తీవ్ర నిరసన

జైపూర్‌లో బ్రహ్మాండమైన ఊరేగింపు: లాఠీ ఛార్జీ, బాష్పవాయుప్రయోగం, అరెస్టులు

జైపూర్, మార్చి 5—

రాజస్థాన్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకుని గవర్నర్ ఆహ్వానించినందుకు నిరసనగా 'సంయుక్తదళ్' నాయకుల నాయకత్వాన నేడిక్కడ పెద్ద ప్రదర్శనం జరిగింది. వివిధ పార్టీల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ పూరేగింపు నగరంలోని ప్రధాన వీధులగుండా సభచేసి తర్వాత 'సివిల్ లైన్స్'కు వెళ్లి హోవర్ బిడ్డికి చేరినప్పుడు ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు అడ్డగించారు.

పూరేగింపుకు నాయకత్వం వహించిన స్వతంత్రపార్టీ అధ్యక్షుడు మహారావల్ లోకేంద్ర సింగ్ ఎమ్. ఎల్. ఏ. అధ్యక్షుడు మాస్టర్ ఆదిత్యేంద్ర, జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్‌కరన్ జోషి, జనసంఘం అధ్యక్షుడు శ్రీ సతీశ్ చంద్ర అగర్వాల్, మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ హెచ్. కె. వ్యాస్‌లు అయిదుగురు జీపులో ఎక్కి అటకాయించిన పోలీసులను చేదించుకుని ముందుకు వెళ్లిపోయారు. ఆ జీపు 'సివిల్ లైన్స్'కు చేరిన

(మిగతా 3 వ పేజీలో

మహారాష్ట్ర నూతన మంత్రివర్గం

25 మంది సభ్యులు

న్యూఢిల్లీ, మార్చి 5— మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి స్వీకరించనున్న శ్రీ వి. పి. నాయక్ తమ కొత్త మంత్రి మండలికి కాంగ్రెస్ అధిష్టానవర్గం ఆమోదం సంపాదించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజులతో సమావేశానంతరం పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, తాను రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించనున్న మంత్రివర్గ సభ్యుల జాబితాలో 'సుమారు 25 మంది సభ్యులు న్నారని తెలిపారు.

బీహార్ లో ప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వం

శ్రీ ఎం. పి. సిన్హా నాయకత్వాన 14 మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం

పాట్నా, మార్చి 5 :

57 సంవత్సరాల వయస్సుగల శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నాయకత్వాన గల బీహార్‌లోని తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం నేటి ఉదయం రాజ్ భవనలో ప్రమాణ స్వీకారం చేసింది

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ 11 మంది మంత్రుల చేత ముగ్గురు ఉపమంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మొదట శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా, సిపిఐ ఉపనాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ సిన్హా, జన క్రాంతి దళ అధ్యక్షుడు శ్రీ దారూర్ సంయుక్త సోషలిస్టుల పార్టీ నాయకుడు, ప్రమాణంచేసిన మిగిలిన మంత్రులు వీరే: శ్రీ రామాశ్రయ నారాయణ్‌సింగ్, శ్రీ జనంజయ నారాయణ్‌సింగ్ (జన క్రాంతి), శ్రీ రామానంద తివారీ, శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల, శ్రీ భోలా ప్రసాదుసింగ్ (ఎస్ ఎస్ పి.), శ్రీ సంత్ దేశఖ్‌సింగ్, శ్రీ ఇంద్రదీప్ నారాయణ్ సింగ్ (పి. కె.) శ్రీ విజయకుమార్ మిశ్రా, శ్రీ రామదేవ్ మహతో (జనసంఘం) మొదలు మంత్రులు — శ్రీ మహేశ్వర్ హెంబ్రమ్ (జన క్రాంతి దళ), శ్రీ రుద్ర ప్రతాప్ సారంగి (జనసంఘం) శ్రీ తేజ నారాయణ్ యాదవ్ (పి. కె.):

రాజభవన్‌లోని విశాలమైన ఎచ్చిక బయలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని అనేకమంది ప్రముఖులు తిలకించారు.

రాజభవన్ వెలుపల వివిధ రాజకీయ పక్షాల ఏర్పాటులో అనేకమంది జనం చేరి వున్నారు. కొత్త మంత్రులు పుష్పగుచ్ఛాలు పంచుతుండగా జనం హర్షధ్వానాలు చేశారు.

ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైనవారిలో శ్రీ అతల్‌బిహారీ వాజపాయ్, హైకోర్టు న్యాయమూర్తులు, కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసన సభ్యులు, కాంగ్రెస్ శాసనసభ్యుడు నాయకుడు శ్రీ మహేష్ ప్రసాదు సిన్హా, కొందరు పాత మంత్రులు వున్నారు.

శ్రీ మహేష్ ప్రసాదుసిన్హా, శ్రీ మహామాయా ప్రసాదుసిన్హాలు లభపడినవారు స్వల్పంగా కొగిలించుకొన్నారు.

మధ్యప్రదేశ్‌లో విమాన ప్రమాదం

కనీసం 57 మంది మృతి

రోమ్, మార్చి 5—80 మంది ప్రయాణం చేస్తున్న కెనేడియన్ విమానం లైబీరియాలోని మన్రోవియాలో మంచు ఫలితంగా రన్‌వేకు దీకొని కూలిపోయింది. తొలి వార్తలు ప్రకారం 57 మంది మృతిచెందినట్లు తెలుస్తున్నది.

మాధవరావు అన్వారీ మృతి

హైదరాబాద్, మార్చి 5—ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రముఖ సమాజ కార్యకర్త శ్రీ మాధవరావు అన్వారీ నేటి తెల్లవారుజామున 3 గంటలకు మెడికేయిల్ ఆసుపత్రిలో స్వర్గస్థులయినట్లు తెలియవచ్చింది.

హోం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలు

ముఖ్యమంత్రి నిర్వహణ: చెన్నారెడ్డికి ఆర్థికశాఖ: తిమ్మారెడ్డికి వ్యవసాయశాఖ

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివిధ శాఖల విభజన గురించి ఆదివారం ఢిల్లీలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా తెలిపారు.

శ్రీ చెంచురామానాయుడు పురావస్తుశాఖ, అటవీశాఖ. శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సంఘీయరిజా శాఖ.

శ్రీ రుద్రరాజు రామలింగరాజు సంఘీక సంక్షేమ శాఖ

శ్రీ శీలం సిద్దారెడ్డి రవాణా, ప్రణాళిక శాఖ.

శ్రీ తోట రామస్వామి సహకార శాఖ

శ్రీ జె. వి. నరసింగరావు వైద్య ప్రజారోగ్య శాఖలు.

శ్రీ తాళ్లపల్లి వీరరాఘవులు విద్యాయిలు, సమాచార శాఖలు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ పరిశ్రమలు, సహకార శాఖ.

శ్రీ వి. వి. సుబ్బారెడ్డి న్యాయశాఖ, న్యాయ స్థానాలు, శాసన రచన, చట్టాలు ఇతర శాఖలు.

శ్రీ బి. వి. గురుమూర్తి పురపాలక శాఖ, ఆర్థికం. శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సంఘీయరిజా శాఖ.

శ్రీ పి. వి. నరసింహారావు న్యాయశాఖ, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, సమాచార శాఖ. పెద్ద పరిశ్రమలు. రవాణా శాఖ.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అర్థిక శాఖ, విద్యాశాఖ. నీటిపారుదల.

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వ్యవసాయశాఖ, సహకార శాఖ. శ్రీ పి. వి. రాజు రెవిన్యూ, పౌర, సరఫరాల శాఖ.

ఈ రోజున మా బ్రాంచి రాయగడలో

(ఒరిస్సా రాష్ట్రము)

తెరువబడునని

మీ అందరి ఆదరాభిమానాలను అపేక్షిస్తున్నాము.

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

(రిజిస్టర్డ్ ఆఫీసు: మచిలీపట్నం — హెడ్ ఆఫీసు: హైదరాబాద్)

కె. ఎస్. దత్
ఛైర్మన్.

టి. ఆర్. భగవత్
జనరల్ మేనేజరు.

ANDHRA BANK LTD.

ఆంధ్రపత్రిక వారపత్రిక చదవండి

వ్యాపారము

20% కమీషన్ మీద ప్రతిపట్టణములోనియు నగరములో ప్రఖ్యాత ఎస్‌కార్టు ట్రాన్సిస్టర్లు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. శాంపిలు ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. Manager, P. B. 1115 [AP-55] Delhi-6.

పుస్తకములు

5 పుస్తకముల పెట్టె రు. 5–50
(1) కాక్కోక శాస్త్రం (2) మహాగ్రాత్ (3) మంచిన పదతులు (4) 84 ఆసనములు (5) రహస్య ఫోటోఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2—. పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS (APD-7) Beat No. 13, Aligarh

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రికదినపత్రిక, వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ప్యాన్ వెండర్లు కావలెను.

పూరు		జిల్లా
పెనుమంట్ర	—	పశ్చిమ గోదావరి
నిడదవోలు	—	తూర్పుగోదావరి
సీతానగరం	—	"
అల్లవరం	—	"
శ్రీశైలం	—	కర్నూలు

వేలము ఉమ్మకము రద్దు

నెం. 17 క్యూ డ్యూమాన్, పాండిచేరి తేది 13—3—67 వ నడుపబడునట్లు ప్రకటించిన జీపుల వేలము ఉమ్మకము రద్దు చేయబడినది— ముత్రేస్.

అల్లూరు గ్రామ పంచాయతీ వేలం నోటీసు

నెల్లూరుజిల్లా అల్లూరు గ్రామ పంచాయతికి సంబంధించిన యీ క్రింది స్థలములో 1967–68 సం.నకు ఫీజు వసూలు మరియు ఫీజు పాక్కులను గ్రామ పంచాయతి కార్యాలయము ఆవరణలో తే 16—3—67 ఉ. గురువారము ఉ. 9 గం.ల నుండి అవసరమైనచో దశిలో ఎక్స్‌క్యూటివ్ ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొంది వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. (ప్రతిపాదన పాట్నర్సీ దఖలు పరచి, మరియు ఏ డిపాజిట్టు కట్టి, నిర్ణయించిన షరతులకు లోబడి, వేలంలో పాల్గొనవలయును.

క్ర.నెం.	వివరములు	డిపాజిట్టు
1.	కూరగాయల మార్కెటులో ఫీజు వసూలు	రు. 50
2.	మత్స్య మాంసముల మార్కెటులో ఫీజు వసూలు	25
3.	బండ్ల దొడ్డి యందు ఫీజు వసూలు	50
4.	బస్‌స్టాండులో ఫీజు వసూలు	100
5.	మార్కెట్టు, పి. డబ్ల్యు. డి. ఆఫీసు, మరియు బస్ స్టాండు వద్ద గల పంచాయతి స్థిరాస్తులో అంగళ్లు పెట్టుకొనుట (ఒక్కొక్కటికి)	10
6.	పంచాయతీలోని రెండు గానుగల ఫీజు (ఒక్కొక్కటికి)	10
7.	పంచాయతీలోని రెండు శ్మశానములలో గడ్డి కోసుకొనుటకు (ఒక్కొక్కటికి)	10
8.	బస్‌స్టాండ్‌లోని హోటలు నడుపుకొనుట	50
9.	పంచాయతీ తూకపు మిషను ఫీజు	15
10.	పంచాయతీలోని వివిధ స్థలములలో గల 30 గుంటలలో 1376 ఫలకికి వేలము పట్టుకొను హక్కు (ఒక్కొక్కటి)	5

మొండెరు నోటీసు

1967–68 సం.నకు యీ క్రింద తెలిపినవి నష్టములు చేయుటకు పంచాయతీ కార్యాలయములో సీలువేసిన మొండెర్లు తేది 15—3—1967 బుధవారము ఉ. 10ల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదే రోజు ఉ. 10—30 గం. లకు హాజరైన మొండెరుదారుల ఎదుట పరిశీలించబడును. ప్రతి మొండెరులోనే సరిపోయిన డిపాజిట్టు కట్టిన రసీదును జతపరచవలయును.

1. చెర్ల మరియు ముళ్ళకి నీటి బండ్లకు 4 ఎడులను నష్టము చేయుట (ఒక్కొక్కటికి) 25
2. వీధి దీపములకు తెల్ల కిరసనాయిలు నష్టము చేయుట 25
3. వీధి దీపములకు రంపిన సొడుగి నష్టము చేయుట 25
4. తెల్ల నష్టము, ఓపురులు బుట్టలు నష్టము చేయుట 25
5. Ser wtype Electric Bulbs నష్టము చేయుట 25
6. స్టేషనరీ నష్టము చేయుట 25

పై తెలిసిన వేలం మరియు మొండెరు పూర్తి వివరములు, కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనగలరు.

(సం) జె. జయగోపాల్
కార్య నిర్వాహక అధికారి
గ్రామ పంచాయతి కార్యాలయము
అల్లూరు, తేది 5—3—67

మద్రాస్ సిటీ సివిల్ కోర్టు

O. S. No. 2510/1966

వాది: ది కమర్షియల్ ఫైనాన్సింగ్ కంపెనీ లిమిటెడ్‌కుగాను భాగస్థుడు వి. వి. రావు.

ప్రతివాదులు: పి. రామకృష్ణయ్య, వి. కృష్ణారెడ్డి, 1/3, మునిసిపల్ హైస్కూలు లేన్, తిరుపతి, చిత్తూరుజిల్లా.

హైర్ పర్చేస్ అగ్రిమెంటు క్రింద సమాలు కావలసిన విలువుమొత్తం రు. 5252/— నాటబట్టుకొనుటకై దాఖలైన పై దావా 13—3—67 ఉ. 11 గంటలకు III వ అసిస్టెంటు జడ్జీయెదుట విచారణకు వాయిదా వేయబడినదని 2వ ప్రతివాదికి తెలుపడమైనది.
ఎన్. పి. రామవాచారి, ఎస్. ఎస్. వరదాచారి, వాది తరపు అడ్వకేట్లు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ — విశాఖపట్నం డివిజను

వేలం నోటీసు

విశాఖపట్నం పారెస్టు డివిజనులో, నర్సీపట్నం రేంజిలో ఈ దిగువ నుదహరించిన వేడి మామిడి తోటలలోని ఫలసాయములను తీసుకొనిపోవుటకు పాక్కు బహిరంగ వేలంలో 10—3—67 న తేది మ. 2 గంటలకు, నర్సీపట్నం పారెస్టు రేంజి ఆఫీసులో, విశాఖపట్నం జిల్లా పారెస్టు ఆఫీసరువారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని వేలంచేయబడును.

షెడ్యూలు

నర్సీపట్నం రేంజి: పెదిమికొండ F. P. I, II, III, V & VI, VII, F. C. I. వద్దనున్న పేంపిల్ ప్లాటు మరియు F. C. VIII of 1962 యొక్క ఫలసాయము.

ఆర్. అప్పారావు,
జిల్లా పారెస్టు ఆఫీసరు, విశాఖపట్నం.

గూడూరు గ్రామ పంచాయతీ వేలము ప్రకటన

కర్నూలుజిల్లా, గూడూరు గ్రామ పంచాయతికి సంబంధించిన ఈ క్రింద కనబరచిన గుత్తలను 1967–68 సం.నకు వసూలు చేసుకొను హక్కును 16—3—1967 తేది గురువారం ఉ. 10 గంటలనుండి పంచాయతి కార్యాలయమువద్ద కార్యనిర్వాహక అధికారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని వేలము వేయబడును. సదరు వేలములో పాల్గొనదలచినవారు ఈ క్రింద కనబరచిన డిపాజిట్లు కట్టి, వేలములో పాల్గొనవలెను. ప్రతి ఆసామి వేలమునకుముందుగా సరియైన పాస్పోర్టు సర్టిఫికెట్లు గ్రామాధికారి దగ్గర మండి గాని, శ్రీ తహసీల్దారుగారి మండి గాని పొంది హాజరువలచవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలంలో తెలుసుకొనవచ్చును.

గుత్త వివరములు	ధరావత్తు
1. వారపు సంత మార్కెట్టు	రు. 200
2. బండ్ల మెట్ట	రు. 50
3. బస్ స్టాండు	రు. 50
4. మటన్ మార్కెట్టు	రు. 50
5. టీఫ్ మార్కెట్టు	రు. 50
6. గొర్రెల కమేలా	రు. 50
7. పెద్ద పశువుల కమేలా	రు. 50
1. రోజువారి కూరగాయల మార్కెట్టు	రు. 50

నం పి జీవనహాయం, బి.ఏ.
ఎగ్జిక్యూటివు ఆఫీసర్,
గూడూరు గ్రామ పంచాయతీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటన

1967 వ సంవత్సరము ఏప్రిల్ 1 వ తేది నుండి గుంటూరు వైద్యకళాశాలలో ప్రారంభమగు "లేబరేటరీ టెక్నీషియన్ల కోర్సు"లో ఒక సంవత్సరము శిక్షణ పొందుటకు కృష్ణా, గుంటూరు మరియు నెల్లూరు జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుండి 20—3—1967 సాయంత్రము 4—00గం.వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఒక రూపాయి మనియార్డరుద్వారాగాని లేక స్వయముగా కళాశాల కార్యాలయములో గాని చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు ఫారము లను తదితర నిబంధనలు గల వివరములను పొందవచ్చును.

శిక్షణానంతరము ఉత్తీర్ణులయిన అభ్యర్థులు ప్రభుత్వ సర్వీసులో నియమింపబడినయెడల తగుమైన జీతమువ్వా, తదితర భత్యములున్ను యివ్వబడును. ఉద్యోగము చూపు బాధ్యత ప్రభుత్వమునకు లేదు.

అభ్యర్థులు S S L C., లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలయును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులకు నెలకు రు 50/— స్టైపండు యివ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు శిక్షణానంతరం అయిదు సంవత్సరములకు తక్కువ కాకుండా ఉద్యోగం చేయగలమని (సినిల్ లేక మిలిటరీ) రు 1—50 బరీదుగల స్టాంపు పేపరుపై దస్తావేజు వ్రాసి యివ్వవలయును.

అర్హతలుగల అభ్యర్థులను కళాశాల భవనములో జరుగు పరీక్షకు పిలిచినయెడల ఎటువంటి వార్తలున్నూ, భత్యములున్నూ యివ్వబడవు.

దరఖాస్తు ఫారములు ఇతర వివరములు 6—3—67 నుండి కళాశాల కార్యాలయములో విక్రయించబడును.

పి. నరసింహారావు
ప్రిన్సిపాల్,
గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు.
గుంటూరు, 18—2—67

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor S. Sambhu Phone: Vijayawada 5667, 5226.

వియత్నాంసమస్యపై పరస్పర అవిశ్వాసాలు

పరిష్కారానికి అవరోధం కలిగిస్తున్నట్టు ఉథాంట్ వెల్లడి

కలకత్తా, మార్చి 4 ఆయా ఏర్పాట్లలో పరస్పరవిశ్వాసంకొరవడినందువల్లనే వియత్నాం సమస్య పరిష్కారానికి మార్గం కనుగొనడంలో ఇబ్బంది ఎదురవుతున్నదని ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

లండన్ మీదుగా న్యూయార్క్ వెడుతున్న ఉథాంట్ డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆగినప్పుడు పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా అన్నారు. తాను మార్చి 2 వ తేదీన రంగూన్‌లో ఉత్తర వియత్నాం ప్రతినిధులను కలుసుకున్నట్టు ఆయన తెలిపారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధులతో చర్చల అనంతరం వియత్నాం సమస్య పరిష్కారాన్ని మీరు ఆశిస్తున్నారా? అని ప్రశ్నించగా పరిష్కారం చాల కష్టమని ఆయన బదులు చెప్పారు.

ఉత్తర వియత్నాంలో ప్రత్యక్షంగా సంప్రతింపులు ప్రారంభిస్తారా? అని ప్రశ్నించగా తాను పరిస్థితిని అంచనావేసే పరిస్థితిలో లేనని ఆయన బదులు చెప్పారు.

లండన్‌లో ఆగినపుడు బ్రిటిష్ ప్రధాని విల్సన్‌ను కలుసుకుంటారా? అని ప్రశ్నించగా "తాను కలుసుకుంటానని అనుకోవడం లేదని" ఆయన సమాధానమిచ్చారు.

డమ్‌డమ్ విమానాశ్రయంవద్ద ఉథాంట్‌కు పశ్చిమబెంగాల్‌మంత్రి శ్రీ జహాంగీర్ కబీర్, ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం. జాన్ స్వాగతం చెప్పారు.

——:o:——

యు. పి. అసెంబ్లీ కాంగ్రెస్‌నాయకత్వం ఎన్నిక ఏకగ్రీవంగా జరగవచ్చని కామరాజు

న్యూఢిల్లీ, మార్చి 4—ఉత్తరప్రదేశ్ శాసన సభ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశం కలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నేడు ఇక్కడ చెప్పారు.

శాసన సభ పార్టీ నాయకత్వానికి శ్రీ సి. బి. గుప్త అభ్యర్థిత్వాన్ని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి ఇది వరకే ఆమోదించారని పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ కామరాజ చెప్పారు.

యు. పి. శాసన సభ తుది సమావేశం రద్దు చేయబడుతుందా? అన్న ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ ఈ విషయమై న్యాయవాదులను సంప్రదిస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి శ్రీమతి కృపలానీ, ఆమె మంత్రివర్గ సహచరుడు శ్రీ సయ్యద్ అలీ జహీర్, శ్రీ కామరాజును అంతకు ముందు కలుసుకున్నారు.

——:o:——

పిల్లల పోషణ నిజమైన కళ

లయన్స్‌క్లబ్ సమావేశంలో డా॥ సాంబశివరావు వివరణ

విజయవాడ, మార్చి 3: పిల్లలకు పాలు పట్టి పోషించటం నిజంగా ఒక కళ అని యీ రోజు సాయంకాలం యిక్కడ వైద్య సంఘ భవనంలో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో డా. కె. సాంబశివరావు స్పష్టం చేశారు. పసిపిల్లలకు అన్నిటికన్నా తల్లిపాలే శ్రేష్ఠమని, తరువాత ఆవుపాలు శ్రేష్ఠం అని ఆయన వివరం చేశారు.

ఈ సమావేశానికి శ్రీ డి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ధర్మారావు నివేదిక సమర్పించారు.

డా. సాంబశివరావు తాను ప్రసంగంలో తల్లులు తెలియక పసిపిల్లలకు పంచివేసే గుమ్మపాలు యిస్తూ ఉంటారని, అది చాలా తప్పు, క్షయ వ్యాధి కూడా దానివల్ల రావచ్చు అని వివరం చేశారు.

మేకపాలు కూడా పంచివేసని, ఉబ్బసం రాకుండా పసిపిల్లలకు ఒకసారి గాడిదపాలు కూడా యివ్వటం కద్దు అని వివరించారు

——:o:——

విందులకు హాజరు కావద్దని అధికారులకు సూచన

న్యూఢిల్లీ, మార్చి 4: ఆహారసరఫరాలో క్లిష్ట పరిస్థితి దృష్ట్యా రెస్టారెంటులలో గాని, హోటళ్లలోగాని విందులకు వచ్చే ఆహ్వానాలను అధికార హోదాలో అంగీకరించవద్దని ప్రభుత్వోద్యోగులకు ఉత్తర్వు చేయడం జరిగింది. ఈ మేరకు కేంద్ర దేశీయాంగమంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఓచార్, ఉత్తరప్రదేశ్‌లలోని క్షామ పీడిత ప్రాంతాలలో ఉపయోగించడానికి రేషన్లను సేకరించవలసిందిగా సూచించారు.

లక్నో, మార్చి 5: ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు శాసనసభా పక్షం నాయకత్వానికి పోటీ ఏర్పడవు కావిస్తున్నారు. రాష్ట్రమంత్రి శ్రీ చరణ్‌సింగ్ తాను నాయకత్వానికి పోటీ చేయనున్నట్లు అప్పుడే ప్రకటించారు.

శ్రీ భగవత్ దయాళ్ శర్మ

హర్యానా అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడుగా ఎన్నిక

చండీఘర్ మార్చి 4— శ్రీ భగవత్ దయాల్ శర్మ నేడు హర్యానా శాసన సభ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నికయ్యారు.

గత సంవత్సరం నవంబరు 1 వ తేదీన హర్యానా రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు శ్రీ శర్మ మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు.

నేడు జరిగిన శాసన సభ కాంగ్రెసు పార్టీ సమావేశానికి మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

మార్చి 18న రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 4—మార్చి 18 వ తేదీ శనివారం రాజ్యసభ సమావేశం కావడానికి రాష్ట్రపతి సమన్లు జారీ చేసినట్లు రాజ్యసభ సచివాలయం నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. లోగడ మార్చి 13 వ తేదీన రాజ్యసభ సమావేశం ఏర్పాటు చేస్తూ జారీ చేసిన సమన్లు రద్దయినవి.

కాంగ్రెస్ పత్తిడికి గవర్నర్ లొంగుబాటు

రాజస్థాన్ వ్యవహారంపై జనసంఘ్ కార్యదర్శి విమర్శ

గ్వాలియర్, మార్చి 5— రాజస్థాన్ ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి కాంగ్రెసు పార్టీని, గవర్నర్ పిలవడం పార్టీ ఒత్తిడికి లొంగిపోవడమేనని అఖిల భారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడొక ప్రకటనలో అండించారు.

గవర్నర్ నిర్ణయంవార్త తనకేగాక దేశంలోని ప్రజాస్వామ్యవాదులందరికి దిగ్భ్రమ కలిగించినదన్నారు.

వైనారిటీ ప్రభుత్వాన్ని రాజస్థాన్ ప్రజలపై రుద్దడానికి గవర్నర్ ప్రయత్నిస్తున్నారని, అది పర్యవసాన ప్రజల నహింపరని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ చేసిన రాజీ ప్రకటనకు అనుగుణంగా గవర్నర్ పై నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టమే, ప్రజల అభిమతాన్ని ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవించకుండా పార్టీ ఒత్తిడికి లొంగిపోయారని శ్రీ ఉపాధ్యాయ విమర్శించారు.

——:o:——

రాజా షణ్ముగ రాజేశ్వర సేతుపతి మరణం

మద్రాసు, మార్చి 4— రామ్‌నాడ్ రాజా శ్రీ ఆర్. షణ్ముగ రాజేశ్వర సేతుపతి నేటి సాయంత్రం ఇక్కడ జనరల్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. ఆయనకు 13 మంది పిల్లలు కలరు. 1952—57 మధ్య ఆయన పబ్లిక్ వర్క్స్ మంత్రిగా పని చేశారు. ఆయన ఎ. ఐ. సి. సి. సభ్యుడు కూడా.

పంజాబ్ ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెస్‌పార్టీకి అవకాశం

గవర్నర్ ధోరణి: ఢిల్లీలో ప్రధాని ఇందిర, కామరాజ్ ప్రభృతుల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4: పంజాబ్ ఎన్నికలలో ఏకపక్షంగా ఎక్కువ శాసనసభ స్థానాలను సంపాదించిం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి మంత్రివర్గం ఏర్పాటులో ప్రథమ అవకాశాన్ని గవర్నర్ ఇవ్వవచ్చునని ఇక్కడ లభ్యమైన సూచనలద్వారా తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు పంజాబ్‌లో కాంగ్రెస్‌పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. శ్రీ అతుల్యఘోష్, శ్రీ జగ్‌జీవన్‌రామ్ కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

పంజాబ్‌లో మంత్రివర్గం ఏర్పాటుకు పంజాబ్‌కాంగ్రెసుకు అధికార పూర్వక అనుమతి ఇచ్చిందా? అని ప్రశ్నించగా, అక్కడ లెజిస్లేచర్ పార్టీనాయకుని ఎన్నుకున్న తర్వాత తాను నిర్ణయం తీసుకోవగలనని శ్రీ కామరాజ తెలిపారు.

గవర్నర్‌కు ప్రతిపక్ష నాయకుని విజ్ఞప్తి

చండీఘర్, మార్చి 4: పంజాబ్‌లో కొత్తగా ఏర్పాటైన ప్రతిపక్షాల ఐక్యసంఘటన నాయకుడు శ్రీ గుర్నామ్‌సింగ్ 104 మంది సభ్యులు కల విధాన సభలో 53 మంది తమకు అనుకూలురని, అందువల్ల తాము మంత్రివర్గం ఏర్పాటు చేసే స్థితిలో కలిగివున్నామని గవర్నర్‌కు చెప్పారు.

శ్రీ గుర్నామ్‌సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు తమను ఆహ్వానించవలసిందిగా కోరుతూ ఢిల్లీలో ఉన్న గవర్నర్‌కు తాను టెలిగ్రాం పంపానన్నారు.

కాంగ్రెస్ శాసనసభా పక్షం నాయకుని ఎన్నిక నాయిదా

చండీఘర్, మార్చి 4: పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక మార్చి 6 వ తేదీకి వాయిదా పడింది. పార్టీ నేడు గంటన్నరసేపు సమావేశమయింది కాని నాయకుని ఎన్నిక సమస్య చేపట్టలేదు.

పార్టీ నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనేందుకు కృషి చేయవలసిందిగా శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్, శ్రీ జైల్‌సింగ్‌లను పార్టీ కోరింది.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జియాల్‌సింగ్ ముఖ్యమంత్రి శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ కాంగ్రెస్ నిధులను దుర్వినియోగపరచినట్లు అభివృద్ధిశాఖామంత్రి శ్రీప్రబోధచంద్ర తీవ్రమైన ఆరోపణలు చేసినప్పుడు సమావేశంలో ఉద్రిక్తత ఏర్పడింది.

ఎన్నికల కోసం అఖిల భారత కాంగ్రెస్ సంఘంనుంచి ఆయిదు లక్షల రూపాయలు లీసుకొనడం జరిగిందని, కాని ఈ మొత్తం అభ్యర్థులకు పంచక, డబ్బు దుర్వినియోగం చేయడం జరిగిందని శ్రీ చంద్ర ఆరోపించినట్లు తెలుస్తున్నది. దీనిపై దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయాలని, ఈ సంఘబృందం కాంగ్రెస్ అధ్యక్షునికి ఒక లేఖ వ్రాస్తున్నానని శ్రీ చంద్ర అన్నారు.

శ్రీ జైల్‌సింగ్ తన పై వచ్చిన ఆరోపణలను పరిశీలించుకొనవచ్చు నన్నారు. కొందరు అభ్యర్థులకు తక్కువ డబ్బు అందిన విషయాన్ని ఆయన అంగీకరిస్తూ, అలాగే తాను పి.సి.సి. అధ్యక్షునిగా ఏ అభ్యర్థికి ఎక్కువ సహకారం అవసరమో నిర్ణయించే హక్కు కలదన్నారు.

గోవా ఎన్నికలు

30 స్థానాలకు 525 నామినేషన్‌లు దాఖలు

పణజి, మార్చి 4—గోవా, డయ్యు, డామన్ శాసన సభకు జరిగే ఎన్నికలకు మొత్తం 30 స్థానాలకు 307 మంది అభ్యర్థులు 525 నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు గత రాత్రి విడుదల చేయబడిన అధికార జాబితా తెలియచేసింది. ఎన్నికలు మార్చి 28 వ తేదీన జరుగుతవి.

మార్చి 6 వ తేదీన, ఉప సంహరణకు అవకాశం లేదీ అవటంచేత, అభ్యర్థుల జాబితా తుది స్వరూపం తెలుస్తుంది. మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ 24 మంది అభ్యర్థులను, సెక్యులర్‌వర్గం యునైటెడ్ గోవ నుల పార్టీ 30 మంది అభ్యర్థులను, షెడ్ కాకెకూ కారీ పక్షం 22 మందిని, సోషలిస్ట్ డెమోక్రాటిక్ పార్టీ 12 మందిని నిలబెట్టుతున్నవి. జనసంఘం, పి. ఎస్. పి, కమ్యూనిస్టు పార్టీలు ఇండిపెండెంటు అభ్యర్థులను బలపర్చుగలవు. పోటీ చేస్తున్న వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. బి. బందోర్కర్, డాక్టర్ జాక్ డిసెక్వీరా, డాక్టర్ ల్వారోడెలియోరా ఫుర్టాడో, శ్రీ కర్మలీ ఉన్నారు.

శ్రీ పీలోర్కర్ ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు.

——:o:——

తుమ్మల సీతారామమూర్తి చౌదరికి సన్మానం

గుంటూరు, మార్చి 3: సుప్రసిద్ధ విద్వత్కవి "అభినవతిక్కన" శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారికి నిన్న సాయంత్రం ఇక్కడ బూధరస్ మల్టిపర్పస్ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్యమున సన్మానం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ మాధభట్ల పెద్దినాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. వెంకటస్వామి స్వాగతం చెప్పారు.

శ్రీ మందలపర్తి ఉపేంద్రశర్మ, శ్రీ ఎ. రామస్వామిశాస్త్రిగారలు ప్రసంగిస్తూ, శ్రీ సీతారామమూర్తి చౌదరిగారి కావ్యాలలోని విశిష్టతను వివరించారు.

అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు తమ ప్రసంగంలో [illegible] తెలుగు [illegible] కవి తిక్కన జన్మస్థలంలో సన్మానం జరగడం తనకెంతో సంతోషం కలిగించిందని, కవిత్రయంలోని తిక్కన తెలుగుభాషను కాపాడాలని పేర్కొనారు. తిక్కన రచనావైశిష్ట్యాన్ని కొనియాడారు.

డి. ఇ. ఒ. శ్రీ డి. వెంకటస్వామి కవిగారికాలువ, మాటవజపాడు రూపాయలు యిచ్చి సత్కరించారు. శ్రీ జి. జాన్ [illegible] [illegible] తదితరులు [illegible] పాల్గొన్నారు.

గవర్నర్ నిర్ణయం నచ్చనిచో అసెంబ్లీలో బలాబలాల పరీక్ష

—కామరాజ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 4— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్‌ను నేడు కలుసుకున్నారు. ఎన్నికల అనంతరం ప్రస్తుతమంగా జరిగిన ఈ సమావేశానికి రాజకీయ పరిశీలకులు గణనీయమైన ప్రాముఖ్యం ఇస్తున్నారు.

సుమారు అరగంటసేపు కొనసాగిన ఈ సమావేశంలో వారు ఉభయులు ఏమి చర్చించారో ఖచ్చితంగా తెలియలేదు.

పత్రికా విలేకరులు పదే పదే అడిగినప్పటికీ, డాక్టర్ రాధాకృష్ణన్‌తో తాము ఏమీ చర్చించలేదని చెప్పడానికి శ్రీ కామరాజ నిరాకరించారు.

శ్రీ కామరాజ రాష్ట్రపతి భవనంనుంచి తిరిగివచ్చిన తరువాత శ్రీమతి ఇందిరా గాంధి ఆయనను కలుసుకున్నారు.

శ్రీయుతులు అతుల్యఘోష్, జగ్‌జీవన్‌రామ్ కూడా ఆయనను కలుసుకున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వం సమస్యపై మీరొక నిర్ణయానికి వచ్చారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి కూడా శ్రీ కామరాజ నిరాకరించారు.

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేట్లు చూచేందుకు గత రెండు రోజులుగా ముమ్మరంగా కృషి జరుగుతున్నది. కాంగ్రెసు కార్యవర్గం మార్చి 9వ తేదీన సమావేశమైనప్పుడు పరిస్థితి మరింత స్పష్టంగా తెలియవచ్చు.

నాయకుని ఎన్నుకునేందుకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ మార్చి 12 వ తేదీన సమావేశ మవుతుంది.

——:o:——

ఎన్నికల ఫలితాల ప్రకటన

సచివాలయం వద్ద ఏర్పాటైన కంట్రోలు రూము కృషి

హైదరాబాదు, మార్చి 5: ఎన్నికలకు సంబంధించిన రాష్ట్రకేంద్ర ఇచ్చట సచివాలయంవద్ద ఏర్పాటుచేసిన కంట్రోలు రూము ద్వారా, రాష్ట్రంలోని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన 1228 మంది అభ్యర్థుల ఫలితాలను టెలిఫోనుపై తెలుసుకొని పత్రికలకు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం నుంచి, 36 గంటల లోపల సరఫరా చేసింది. రాష్ట్రంలో 325 అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగినవి.

ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ శ్రీనివాస కుమార్, ప్రభుత్వ ఉపకార్యదర్శి శ్రీ పి. గోపాలరావు, 6 గురు ఇతర అధికారులు, అనేకమంది క్లర్కులు ఆఫీసరులు, సూపర్‌వైజరులు, గుమస్తాలు అహోరాత్రాలు ఎన్నికల ఫలితాలను అందుకొని ప్రచారం చేయటంలో కృషి చేశారు.

ముందుగా అధికారులు నియోజక వర్గములలో బాగా పర్యటన జరిపారు. పోలింగ్ జరుగుతున్నప్పుడు కూడా పర్యటించి పరిశీలన జరిపారు.

రాష్ట్రపతితో కామరాజ్ భేటీ

న్యూఢిల్లీ, మార్చి 4— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్‌ను నేడు కలుసుకున్నారు. ఎన్నికల అనంతరం ప్రస్తుతమంగా జరిగిన ఈ సమావేశానికి రాజకీయ పరిశీలకులు గణనీయమైన ప్రాముఖ్యం ఇస్తున్నారు.

సుమారు అరగంటసేపు కొనసాగిన ఈ సమావేశంలో వారు ఉభయులు ఏమి చర్చించారో ఖచ్చితంగా తెలియలేదు.

పత్రికా విలేకరులు పదే పదే అడిగినప్పటికీ, డాక్టర్ రాధాకృష్ణన్‌తో తాము ఏమీ చర్చించలేదని చెప్పడానికి శ్రీ కామరాజ నిరాకరించారు.

శ్రీ కామరాజ రాష్ట్రపతి భవనంనుంచి తిరిగివచ్చిన తరువాత శ్రీమతి ఇందిరా గాంధి ఆయనను కలుసుకున్నారు.

శ్రీయుతులు అతుల్యఘోష్, జగ్‌జీవన్‌రామ్ కూడా ఆయనను కలుసుకున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వం సమస్యపై మీరొక నిర్ణయానికి వచ్చారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి కూడా శ్రీ కామరాజ నిరాకరించారు.

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేట్లు చూచేందుకు గత రెండు రోజులుగా ముమ్మరంగా కృషి జరుగుతున్నది. కాంగ్రెసు కార్యవర్గం మార్చి 9వ తేదీన సమావేశమైనప్పుడు పరిస్థితి మరింత స్పష్టంగా తెలియవచ్చు.

నాయకుని ఎన్నుకునేందుకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ మార్చి 12 వ తేదీన సమావే

జాతీయ ప్రభుత్వం వైపు ప్రజల మొగ్గు

సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ధవాన్ వ్యాఖ్య

ఢిల్లీ, (యు. పి.) మార్చి 5

సార్వత్రిక ఎన్నికలలో ప్రజల తీర్పునుబట్టి, దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ ఒక రాజకీయపక్షం అధికారాన్ని గుప్తగోలాలని దేశపర కోరటం లేదనీ, ఆర్థిక విషమపరిస్థితిని పరిష్కరించగల జాతీయ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడాలని ప్రజలు కోరుతున్నారనీ తెలుస్తున్నదని, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ధవాన్ నే డిక్కడ అన్నారు.

పశ్చిమబంగ్రా డిగ్రీ కళాశాలలో స్నాతకోపన్యాసం చేస్తూ, ఇటీవల పార్టీలలో కలిసి సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసు ఒత్తిడి చేసేందుకుగాను, కేంద్రానికి కాంగ్రెస్ పార్టీని తక్కువ మెజారిటీతో ఎన్నుకోవటం జరిగిందని, పార్టీలోని ముఖ్య నాయకులు, వారి వర్గాలు ఎన్నో సూత్రాల ప్రాతిపదికా లేకుండా పొగుపడుతున్న 'అవకాశ' వ్యూహాల వల్ల ప్రజలు మిగతా పోయారని పెక్కుమంది కేంద్ర, రాష్ట్ర మంత్రులు పరాజయం పొందటమే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు.

ఎన్నికల ఫలితాలను విపులంగా పరిశీలించి చూచినట్లయితే, పోటీలు తత్యంత ఇష్టతతో ఏకలక్ష్య బద్ధులే వ్యవహరించారని తెలుస్తున్నదని శ్రీ ధవాన్ అన్నారు. భారతీయ ప్రజాస్వామిక వ్యవస్థ పెరిపాలదుతూన్నదనీ, మావో థెసాలో వంటి తంతకాలులు బద్దలు కొట్టడం ద్వారా కాక, వాటిని లెక్కచేయటంలో ముఖ్యమైన పార్టీలూ పోటీ చేయగలిగి ప్రజలు బాగా దెబ్బతిన్నారని, రేపటి క్షామం, అధిక ధరల ముప్పును నివారించ కారణం రోజుయ్యాయనీ పేర్కొన్నారు. వ పాలకులే ప్రజలు మార్పును వాంఛించారని కూడా పేర్కొన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్ పోటీకి కాంటా యిం దర్శన్ను చేయడానికి ఒక సంఘాన్ని వేయాలని విశ్వయించి, యిందుకు ప్రదేశ్ గింది.

మద్రాసులో కాంగ్రెస్ ఓటమికి కారణాలు

ప్రదేశ్ కాంగ్రెస్ ఎదరణ

మద్రాసు, మార్చి 5 : ఎన్నికలలో కాంగ్రెసుకు కలిగిన పరాజయాలకు పరిశీలించ దగిన ఏర్పాటులను అమలుపరచాలని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశం చేసి పూర్తయింది. కార్యవర్గం సూచించిన తీర్మానాన్ని యీ సమావేశం ఆమోదించింది.

రాష్ట్రంలో పార్టీకి కలిగిన పరాజయాలకు ఈ సమావేశం విశ్రాంతిని, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య సోషలిజం సిద్ధాంతం కృషి జరుపవలసినదిగా కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ పోటమికి కారణాలను వివరిస్తూ, పదేళ్ల దురాక్రమణల పిల్ల ప్రజలు బాగా దెబ్బతిన్నారని, రేపటి క్షామం, అవార ధాన్యాలోటు, అధిక ధరలు ముప్పును సూచిస్తున్నారు. పాలకులే ప్రజలు మార్పును వాంఛించారని పేర్కొన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్ పోటమికి కారణాలు పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవటానికి కాంగ్రెస్ అధ్యక్షులు, అనేక మండలాలోని కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేకాధికారులుగా పాల్గొన్నారు. ఈ సమావేశం రహస్యంగా జరిగింది.

స్వతంత్రపార్టీ సమస్యలు

విజయవాడలో నాయకుల చర్చలు

విజయవాడ, మార్చి 5 : రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గ, పార్లమెంటరీ బోర్డు సంయుక్త సమావేశం యీ రోజు ఉదయం యిక్కడ రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యాలయంలో జరిగింది.

మధ్యాహ్నం స్వతంత్ర పార్టీ తరపున రాష్ట్ర శాసన సభకు లోక్ సభకు పోటీ చేసిన అభ్యర్థుల సభ కూడా జరిగింది. ఈ సమావేశానికి విజయం పొందిన అభ్యర్థులు, పోటీపోయిన అభ్యర్థులు కూడా చాలా మంది వచ్చారు.

ఈ రెండు సమావేశాలు కూడా అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు (శ్రీ గొతులచ్చన్న, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి మరికొన్ని ప్రముఖ వారు కులు చాలా మంది పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ అచ్చన్న గెలిచిన లోక్‌సభ స్థానానికి ఆచార్య రంగా పోటీ చేసే విషయం, రాష్ట్ర శాసన సభలోని స్వతంత్ర పార్టీ వాయకుని ఎన్నిక విషయం చర్చించ బడ్డట్టు తెలుస్తోంది.

రాష్ట్ర శాసన సభకు, లోక్‌సభకు జరిగిన ఎన్నికల ఫలితాలను బట్టి సమావేశంలో సమీక్షించినట్లు తెలుస్తోంది. పోటీపోయిన అభ్యర్థులు తమ పోటమికి గల కారణాలను వివరించినట్లు చెప్పబడుతోంది.

మద్రాసు, మార్చి 5 — లోకసభ ఉప సభాపతి పదవికి ఒక ప్రతిపక్షానికి అభ్యర్థిగా యిచ్చిన ప్రతిపాదనను కాంగ్రెసు అధిష్ఠానవర్గం సమర్థించటం లేదని అక్కడి రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ వేడిక్కడ చెప్పారు.

మద్రాసులో పంజా కురువాయ్ బియ్యానికి కేరళలో మంచి మార్కెట్ ఉంది. ఈ రకాన్ని మద్రాసులో సాధారణంగా ఉపయోగించరు.

దక్షిణమండలం ఏర్పాటయితే తమ రాష్ట్రమంటుని కేరళకు దొరుకుతుందని బియ్యాన్ని తీసుకుపోయే సమస్య సమసిపోగలదని మైసూరు భావించవచ్చు.

ఈ మండలంలో బాగా మిగులు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దక్షిణ మండలాన్ని ఏర్పాటు చేస్తే లుక్కుడి బియ్యానికి మంచి ధర కిట్టుబాటు కావచ్చు.

తూర్పు ప్రాంతంలో పశ్చిమ బెంగాల్ పరిస్థితులో గల కాంగ్రెసేతర ప్రభుత్వాలు కూడా ఒకే విధమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. పశ్చిమబెంగాల్ లోని బియ్యం లోటును తీర్చడానికి ఒరిస్సా

దక్షిణ ఆహారమండలం పునరుద్ధరణసంభవమా

కేంద్రంలోను రాష్ట్రాలలోను కొత్త మంత్రివర్గాలు ఏర్పడిన అనంతరం ప్రస్తుత ఆహార మండలాల పద్ధతిని గురించి పునఃపరిశీలన జరగగలదని తెలుస్తోంది.

న్యూఢిల్లీ, మార్చి 5 :

ప్రస్తుతం ఏ రాష్ట్రానికారాష్ట్రం ఆహార మండలంగా ఉంది. ఈ విధంగా పంపుచుద్యు సమస్యం సీపార్సు చేయగా గత పార్లమెంటులో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం దీనిని ఆమోదించింది. అ తర్వాత యీ సీపార్సును కేంద్రమంత్రివర్గం ఆమోదించింది.

కాని ఇప్పుడు రాష్ట్రాలలో వివిధ రాజకీయపక్షాలు అధికారంలోనికి రావడంవల్లనో యీ క్రిష్ట సమస్యపుగురించి కొత్త ముఖ్యమంత్రులతో కేంద్రం మరల సంప్రదిస్తుంది.

కేంద్ర ఆహారశాఖ ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని తరువాత వెంటనే మార్చి వారంలో ఏర్పాటు చేసింది. కాని ఆహార పరిస్థితిని పరిశీలించడానికి కొత్త ప్రభుత్వాలకు అవసరమైన వ్యవధి యిచ్చేందుకుగాను, ముఖ్యమంత్రుల సమావేశాన్ని కొద్ది వారాలపాటు వాయిదా వేయడం సంభవమని తెలుస్తోంది.

కాంగ్రెస్ అధికారంలోనికి రాని రాష్ట్రాలలోని వివిధ నాయకులు బుటోలో ఆహార పరిస్థితిపై చేస్తున్న ప్రకటనలను బట్టి వారు తెస్న ఆహారమండలాల కు మారుగా పెద్ద మండలాలు ఏర్పాటుకే ప్రాధాన్యతయిస్తున్నట్లు లుక్కుడి అభిజ్ఞ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

అంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ మద్రాసులతో కలసి దక్షిణ బియ్యం మండలాన్ని రేపిగి ఏర్పాటు చేయాలన్న భావన బాగా ఎక్కువగా కనిపిస్తోంది.

కేరళ బియ్యం అవసరాలను తీర్చడంలో ఆసుకు వీలైనంత వరకు సహకరించాలనని మద్రాసు కొత్త ముఖ్యమంత్రి అన్నాడురై హామీ ఇచ్చారు

తక్కిన రాష్ట్రాలతో ఒక బియ్యం మండలం ఏర్పాటును సమర్థిస్తూ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మొన్న బెంగుళూరులో జరిగిన పత్రికా సమావేశంలో ఈ ప్రాంతంలోని మిగుల ఆహార ధాన్యాలను, విద్యుచ్ఛక్తిని కాంగ్రెసేతర ప్రభుత్వాలు గల కేరళ, మద్రాసులకు సరఫరా చేయడానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు.

దక్షిణ బియ్యం మండలంవల్ల బాగా లాభం పొందే రాష్ట్రం కేరళ కాగలదు. అప్పుడా రాష్ట్రపు తన బియ్యం అవసరాలను తీర్చుకో వచ్చు.

మద్రాసులో పంజా కురువాయ్ బియ్యానికి కేరళలో మంచి మార్కెట్ ఉంది. ఈ రకాన్ని మద్రాసులో సాధారణంగా ఉపయోగించరు.

దక్షిణమండలం ఏర్పాటయితే తమ రాష్ట్రమంటుని కేరళకు దొరుకుతుందని బియ్యాన్ని తీసుకుపోయే సమస్య సమసిపోగలదని మైసూరు భావించవచ్చు.

ఈ మండలంలో బాగా మిగులు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దక్షిణ మండలాన్ని ఏర్పాటు చేస్తే లుక్కుడి బియ్యానికి మంచి ధర కిట్టుబాటు కావచ్చు.

తూర్పు ప్రాంతంలో పశ్చిమ బెంగాల్ పరిస్థితులో గల కాంగ్రెసేతర ప్రభుత్వాలు కూడా ఒకే విధమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. పశ్చిమబెంగాల్ లోని బియ్యం లోటును తీర్చడానికి ఒరిస్సా

సభాపతి పదవికి శ్రీ కుంతే

న్యూఢిల్లీ, మార్చి 5 : లోకసభ సభాపతి పదవికి అభ్యర్థి ఎవ్వరు అనే విషయమై కాంగ్రెసు పార్టీ వర్గాలలో పెక్కు పేర్లు వినవస్తున్నవి

బొంబాయి రాష్ట్రపు మాజీ సభాపతి శ్రీ డి. జె. కుంతే, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, మాజీ న్యాయమంత్రి శ్రీ ఎ. జె. సన్, మహారాష్ట్ర మాజీ మంత్రి శ్రీ శాంతిలాల్‌షా, కాంగ్రెస్‌లో సీనియర్ సభ్యుడు శ్రీ మొనతికంతో తిరుమలరావు ప్రభృతుల పేర్లు వినవస్తున్నవి. శ్రీ కుంతే ఇండోపెంటులు అభ్యర్థిగా ఎన్నికైనందున, ఆయన సభాపతి కాగలవకాశాలు ఎక్కువగా కనబడి భావిస్తున్నారు.

———:o:———

గవర్నర్ నిర్ణయంపై అగ్రహం అనవసరం

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రకటన

జైపూర్, మార్చి 5— ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసు అవ్వానించా లన్న గవర్నర్ నిర్ణయం పట్ల అగ్రహం చెందవలసిన అవసరమేమీలేదని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా పేట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆందోళనపరులు మా ఇంట్లోకి రాళ్లు విసిరారు. అవరణలోకి బలవంతంగా ప్రవేశించడానికి 'ప్రయత్నించారు' అని ఆయన తెలిపారు.

శాసన సభ త్వరలోనే సమావేశమవుతుందని, తమకు మెజారిటీ లేకపోతే ప్రతిపక్షంవారు అప్పుడు తమను పడగొట్టవచ్చు నని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి అధికారం ఇచ్చారు.

మొత్తం 428 సంధిలోను 300 మంది సభ్యులు యీ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికలలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు, అనేక మండలాలోని కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేకాహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సమావేశం రహస్యంగా జరిగింది.

రాష్ట్ర మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

రెడ్డిని కలుసుకోగా — మేము చెప్పేది ఏమీ లేదు. మీ కూడుడి'' అని అన్నారు.

(శ్రీ విజయభాస్కరరెడ్డి కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా వున్నారు. ఆయన తమ శాసన సభ్యులూ కాదు ఇటు శాసన పరిషత్ సభ్యులూ కాదు. (శ్రీ తోట రామస్వామి, శ్రీ ఆర్. రామలింగరాజు, శ్రీ కేశం సిద్ధారెడ్డిగార్లు పరిషత్ సభ్యులు.

కొత్త మంత్రివర్గంలో చేర్చబడిన పేర్లలో తెలంగాణా ప్రాంతాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది: మంత్రి వర్గంలో ఆంధ్ర, తెలంగాణాలకు ప్రాతినిధ్యం 2—1 నిష్పత్తిలో వుండాలని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయ్యేటపుడు పెద్దమనుషుల ఒప్పందం కుదిరింది.

పి. సి. సి. అధ్యక్షుడు (శ్రీ తన్నీరు రెడ్డి ఉపాధ్యక్షుడు (శ్రీ వి. బి. రాజు, కార్యదర్శి (శ్రీ సిద్ధారెడ్డి మంత్రివర్గంలో చేర్చబడుటకు పక్షే జూనిలో కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు తంగే వరకూ పాత మనవులను కొనసాగించ గలరని తు. ఎన్. వ వివేకరి చెప్పున్నారు.

రెండవ జాబితాలో ప్రత్యర్థి వర్గానికి స్థానం

రెండవ జాబితాలో ముఖ్యమంత్రి ప్రత్యర్థి వర్గంలోని కొందరికి స్థానం కల్పించవచ్చు నని అభిజ్ఞవర్గాల వారి ద్వారా తెలియ వచ్చింది.

ఢిల్లీలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాలోచనలు

న్యూఢిల్లీ, మార్చి 4: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి ప్రధానమంత్రులతో మాట్లాడుతూ తమ మంత్రివర్గ సభ్యుల జాబితాకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం సమ్మతిని పొందినట్లు చెప్పారు.

హైదరాబాదునుండి నేటిపొద్దుగుంకాలం ఇక్కడికి రాగానే శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

శ్రీ దినేష్‌సింగ్ చర్చలు

విదేశాంగశాఖా మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు ఆంధ్రప్రదేశ్ ప్రతిపత్తి అభివృద్ధానికి వచ్చి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో సమాలోచనలు జరిపారు.

ఢిల్లీ అరగంటసేపు జరిగిన కీలక సమావేశంలో మంత్రి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి జరగనున్న పోటీ దృష్ట్యా, అత్యంత ప్రాధాన్యమైనవని భావించబడుతున్నారు.

రాజస్థాన్ ప్రతిపక్షాల నిరసన

(1 వ పేజీ తరువాయి)

పనికి రాగానే మళ్లీ అక్కడున్న పోలీసులు తీవ్రమ లాఠీ నాయకులందరినీ కట్టడిలో తీసుకున్నారు.

(ప్రదర్శకులు అటరాయించిన పోలీసులను చేదించుకుని సుందరుకు పోవడానికి ప్రయత్నించగా, వెంటనే పోలీసులు లాఠీ వాడు గోలాలు ప్రయోగించారు.

హోవర్‌క్రిడ్జి మీద ఉన్న కొంత మంది ప్రజలు 'సివిల్ లైన్స్' వైపు వెళ్లగా పెద్దు సంఖ్యాబలంతో వచ్చిన పోలీసులు వారిని అడ్డగించడానికై పట్టి లాఠీ వాయువు ప్రయోగించారు.

కైలీ హోవర్ క్రిడ్జి 'సివిల్ లైన్స్' ప్రాంతాలలో నిన్నటి నుంచి వారం రోజుల పరకు 144 సెక్షన్ విధించబడింది.

హోవర్ క్రిడ్జి వద్ద ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జి కూడా చేశారు.

కొంత మంది ప్రదర్శకులు 'సివిల్ లైన్స్' వైపు వురోగమించి, ముఖ్యమంత్రి నివాస భవనంలోకి ప్రవేశించి రాళ్లు రువ్వడం ప్రారంభించారు. వెంటనే పోలీసులు లాఠీ వాయు ప్రయోగం జరిపారు. ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో రాష్ట్ర ఎస్. ఎస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ మూరజ నారాయణ్ చౌధురి, పరోక్ష ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఉమాశంకర్ దబరియా కూడా ఉన్నారు.

మొత్తం 130 మంది నిరసన చేసినట్లు అధికార వర్గాలవారు తెలియజేశారు.

రాజస్థాన్ కొత్త శాసనసభ మార్చి 20వ తేదీన సమావేశ మవుతుంది.

21వ తేదీన సభాపతిని ఎన్నుకుంటారు. ఆ రోజు సాయంత్రం గవర్నర్ ప్రసంగిస్తారు.

ప్రతిపక్షాల నిరసన ప్రకటన

రాజస్థాన్‌లో కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఎన్నుకోవలసిందిగా, రాష్ట్ర గవర్నర్, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను ఆహ్వానించి నందుకు ప్రతిపక్షాలు తీవ్ర నిరసన తెలుపుతూ, ప్రజాస్వామ్య మార్గాలకు విరుద్ధంగా ఏర్పడే కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు విశ్రమించబోమని నిన్న సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను, గవర్నర్ శ్రీ సంపూర్ణానంద్ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా విన్న కోరారు.

గవర్నర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమనీ, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నదనీ, ప్రజలు దీన్ని సహించరనీ, తమ అన్యాయాన్ని తరిక్షేపే వరకు తాము విశ్రమించేది లేదని ప్రతిపక్షాలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ ప్రకటనమీద మహారాణి గాయత్రీదేవి, ప్రతిపక్షాల యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు మహారావల్ లక్ష్మణ్‌సింగ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని అధికారమంచి తొలగించడానికి ప్రతిపక్షాలు శాంతియుత మైన, రాజ్యాంగబద్ధమైన అన్ని చర్యలు శక్తి వనలనని పై ప్రకటనలో తెలియజేశారు.

మార్చి 11 వ తేదిని 'నిరసనదినం'గా నిర్ణయించారు. భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించేందుకు శ్రీ కుంభరామ్ ఆర్య కన్వీనర్‌గా 15 మంది సభ్యులతో కమిటీని నియమించారు.

రాజస్థాన్ కొత్త శాసనసభలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ స్థానాలు వున్నందున, ఇండిపెండెంట్లను లెక్కకుతీసుకోకుండా, కాంగ్రెసు పార్టీ వాయకుని మంత్రివర్గం ఏర్పాటుచేయవలసిందిగా కోరనని రాష్ట్రగవర్నర్ చెప్పారు.

మొత్తం 184 స్థానాలుగల అసెంబ్లీలో కాంగ్రెసులకు 88. 15మంది ఇండిపెండెంట్లు. స్వతంత్రపార్టీకి 49 సీట్లువుండగా జనసంఘానికి 22 స్థానాలు వున్నాయి.

ఇండిపెండెంట్లను గవర్నర్ లెక్కలోకి తీసుకోవక పోవడం పొస్సాన్నదమనీ, రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ఈ విధంగా చేసే పక్షం అయినపటేదని ప్రతిపక్షాలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

ఈ పరిణామాలను పురస్కరించుకుని జైపూర్‌లో నిన్న హర్తాలు జరిగినది. పల్లె బెరందల ప్రదర్శన కూడా జరిగింది. దుకాణాలు బలవంతంగా మూయించివేయడుకు, అన్నులను నష్టం కలిగించేందుకు పోలీసులు నిన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు.

144 వ సెక్షన్ విధింపు

జైపూర్‌లో నిన్నటి నుంచి వారం రోజుల పాటు 144వ సెక్షన్ విధించారు. లిఖితపూర్వకమైన అనుమతి లేనిదే సభలు, పూరేగింపులు జరుపరాదని ఉంక్షలు విధించారు.

ఏరాష్ట్రంలోనైనా అక్కడి గవర్నర్ తీసుకునే నిర్ణయం పట్ల ప్రతిపక్షాలు సంతృప్తి పడని పక్షంలో వెంటనే శాసనసభ సమావేశపరచి, పార్టీల బలాబలాలు తెల్పుకోవడమే, ఇదే రాజ్యాంగబద్ధమైన పద్ధతి అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నిన్న వారి ప్రకటనలో సూచించారు.

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజనారాయణ్ నిన్న ఢిల్లీలో ఒక ప్రకటనచేస్తూ రాజస్థాన్ గవర్నర్ నిర్ణయం ప్రజాస్వామ్య విరుద్ధమనీ, రాజకీయ నైతిక సూత్రాలకు కూడా పూర్తి విరుద్ధమనీ, ప్రజాభిప్రాయాన్ని ఆయన సవాలు చేస్తున్నారని విమర్శించారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
టెండరు నోటీసు
No. O. P. SB : 3320 VZT: 3

మాచిలీపట్నం ఇన్‌స్టలేషన్ వద్ద ఒకవేదాలు కాలము అనేక రకములైన పారేజి పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుఫారములను 15—3—67 తేదీకి మందుకుండా బ్రాంచి ఆపరేషన్స్ మేనేజరు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, 150—ఎ, సౌత్‌రోడ్డు, మద్రాసు—2, వారినుండి లేక ఇన్‌స్టలేషన్ మేనేజరు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం వారి నుండి పెట్టు ఒకటికి రు 5 (తిరుగు జమరాదు) వంతున కొనుగోలు లేక మనియార్డరుగాచెల్లించి పొందవచ్చును. ప్రతి టెండరుతో ధరావత్తు క్రింద రు. 250 డిమాండు డ్రాఫ్టు సమ్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్: (మార్కెటింగ్ డివిజన్) మద్రాసు—2 వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసు—2, వారిద్వారా చెల్లింపబడునట్లు, తీసి పంపి పరచవలెను. ఈ డబ్బు టెండరర్లకు వాపసుచేయబడును విజయము పొందిన టెండరరు రు. 1000/—(వెయ్యి రూపాయలు మాత్రం) కార్పొరేషన్ వద్ద సెక్యూరిటి డిపాజిట్‌గా చెల్లించవలెను. కంట్రాక్టు సంతృప్తికరముగా జరిపినదరువాత యీ డబ్బు వాపసు చేయబడును. టెండర్లను సీలువేసిన కవరులో టెండరు, కవరుపైన, ''విశాఖపట్నం ఇన్‌స్టలేషన్‌వద్ద బోజేజ్ కంట్రాక్టు టెండరు'' అని వ్రాసి, బ్రాంచి ఆపరేషన్సు మేనేజరు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, 150—ఎ, సౌత్‌రోడ్డు, — మద్రాసు—2 వారికి 20—3—67 తేదీకి ముందుగా లేక ఆ నాడు మధ్యాహ్నము 3 గంటల్లోగా చేరునట్లు పంపవలెను. ఏ కారణములు తెలుపకుండా, ఏ టెండరునైనా, లేక అన్ని టెండర్లనైనా నిరాకరించుటకు లేక ఆంగీకరించుటకు అధికారమును బ్రాంచి మేనేజరు రిజర్వు చేసికొనియున్నారు.

బ్రాంచి ఆపరేషన్స్ మేనేజర్

ఏలూరు మునిసిపాలిటి
నోటిఫికేషన్

మునిసిపల్ సెకండరీ స్కూళ్లలో గ్రేడు II తెలుగు పండితులుగా నియమింపబడుటకు దరఖాస్తులు ఏలూరు మునిసిపాలిటి సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు వారికి 13—3—67 తేదివరకు అందుకొనబడును.

1. అర్హతలు: (1) పోయంటల్ ఫైనల్‌తో పాటు పండిట్స్ శిక్షణ పొందినవారు. తెలుగు సెలుగుగా N. B. A. సేకండరీ గ్రేడు టీచర్స్ శిక్షణ పొందినవారు,

2. జీతం స్కేలు : రు. 100—5—150 మరియు సాధారణ అలవెన్సులు.

(సం) శంకరరావు దేశాయ్
మునిసిపల్‌ఆఫీసు, ఏలూరు. } సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు,

కృష్ణా జిల్లా పరిషత్
టెండరు నోటీసు

1967—68 సం.లో కృష్ణా జిల్లా పరిషత్ ఆఫీసుకున్నా పరిషత్ అధికారముక్రింద సువర్యాలయములకున్నా, మరియు బ్లాండింగ్ కవులు చేయుటకు కృష్ణా జిల్లా పరిషత్ సెక్రటరీ గారికి అడ్రసు చేయబడి, సీలు చేయబడిన టెండర్లు అందుకు నిర్ణయింపబడిన ఫారములో ది 20.3.67 సాయంకాలము 4.00 గంటల వరకు కృష్ణా జిల్లాపరిషత్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు, ఇతర వివరములు టెండరు ఫారములో వివరింపబడును. టెండరు ఫారము ఒక్కొక్కటికి రు. 3/—ఆ తరీదు. సవరణ సమ్మతి మనియార్డరుద్వారా గాని స్వయముగా గాని చెల్లించి జిల్లా పరిషత్ ఆఫీసు పని చేయు అన్ని వేళలందు టెండరు ఫారము పొందవచ్చును. మచిలీపట్టణములో యున్నముత్రణాలయములకు ప్రాముఖ్యత యివ్వబడును.

విజయవాడ, 28.2.67 } (సం) టి.రామారెడ్డి, కార్యదర్శి, జిల్లాపరిషత్‌ఆఫీసు.

కృతజ్ఞత

సంధ్యార అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తద్వారా నా విజయానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలకు, తోడ్పడిన వోటర్లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు తెల్పుతూ,

యస్. బి. నబీసాబు

మిల్లర్ సైకిల్/డైనమో లైటింగ్ సెట్టులు
రాత్రిపూట సురక్షితంగా
సైకిల్ త్రొక్కడాన్ని సాధ్యం చేసినవి

మిల్లర్ సైకిల్ డైనమో లైటింగ్ సెట్టులు ముందు 30 గజాల దూరం వరకు వెలుతురు ప్రసారింపజేస్తూ వుండగలవు. నమ్మకంగా, నమ్మకంగా పనిచేయు దానికి మిల్లర్ సైకిల్ డైనమో లైటింగ్ సెట్టులనే కోరండి.

ప్రత్యేకతలు:
● తక్కువ వేగంతో నడిపేటప్పుడుకూడా వెలుతురు తగ్గకుండా వుండడానికి ఎలక్ట్రిక్ కోర్ మాగ్నెట్ రోటార్ ● డైనమో ఒకేరకంగా స్థిరంగా పనిచేసే ఏర్పాటు; వేగంగా రోడ్డు బాగా మడిపోతే ● వెలుతురు బాగా వుండడానికి వనరుగా వాక్యూమ్ వెలర్తెక్ రిఫ్లెక్టర్ ● నాణ్యతగల ఎగుడు దిగుడుగల రోడ్డుగల ఏర్పాటు ● వగలకుండాను, గీరేడ వదలకుండానుండగల "వైయాకోన్" బ్రంబ్ లెన్స్.

మిల్లర్ ల్యాంప్ వుంటే మీరు సర్వదా సరియైన దారిలోనే వుంటారు
94 సంవత్సరాలకు పైగా పేరు ప్రఖ్యాతులు గాంచిన హెచ్. మిల్లర్ & కంపెనీ లిమిటెడ్, లర్నింగ్‌హామ్, యునైటెడ్ కింగ్‌డమ్‌వారి సహకారంతో తయారవుతున్నవి.
టివి మిల్లర్ లిమిటెడ్, మద్రాసు-1
వర్క్స్: అంబత్తూరు, మద్రాసు-53
® హెచ్. మిల్లర్ & కం., లి., యు. కె. వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు, ఇండియాలో తయారుచేయబడినది: మిల్లర్ లి., మద్రాసు-1. రిజిస్టర్డ్ వాడకందారు.
® వారి సంస్థలలో ఒకటి

బాంబింగ్ మానితే హనోయ్ సైన్యాలనుపసిష్ఠం చేయవచ్చు

—ఉ థాంట్ అభిప్రాయం

లండన్, మార్చి 5—ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు వేయడాన్ని నిలిపివేసినట్లయితే, ఆ విరామకాలాన్ని దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు దళాలను పటిష్టం చేయడానికి ఉపయోగించుకోవచ్చు హనోయ్ పాటించ ఇష్టపడదని తాను భావించటం లేదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ వేడిక్కడ చెప్పారు.

న్యూయార్క్ బయల్దేరే ముందు పత్రికా సమావేశంలో జరిగిన పత్రికా గోష్ఠిలో పత్రికలు అడిగిన ప్రశ్నలకు ఉ థాంట్ జవాబిస్తూ గతంలో జాంబియా ప్రయోగం విజయవంతం జరిగినదనుకున్నా ఉభయ పక్షాలూ తమ బలాలను పెంపొందించుకొన్నాయన్నారు.

శ్రీ థాంట్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ బ్రౌన్ క్రిడ్ చేసిన ఇక్కడ తరలు జరిపారు.

హనోయ్ కొత్త నైతికత అయిన తీలుపు కొని వస్తున్నట్టు నేటి పత్రికలలో వచ్చిన వార్తలు గురించి అడుగగా అలాంటి వార్తలు అరలే నని అయినవని కానవి ఉ థాంట్ జవాబిచారు.

వియత్నాంపై శాంతి సంభాషణలు జరగాలంటే 17వ అర్థాంశ రేఖకు ఉత్తరం నైపున్న భాగములు వేయడాన్ని ఆపివేయాలని తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

వియత్నాంలో శాంతి స్థాపనకు సరిపడ ఇంకేమంటే కాకు ఇప్పటికి ఆశా పూరితమైన అవకాశాలు ఏమీ లేవని ఆయన చెప్పారు.

రవీంద్రభారతిలో సుబ్బలక్

పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలి

తాడేపల్లిగూడెం సభ అభ్యర్థన

తాడేపల్లిగూడెం మార్చి 4:— పశ్చిమగోదావరిజిల్లా పంచాయితీ ఉద్యోగుల సమాఖ్య ఇటీవల తాడేపల్లిగూడెం కళ్యాణమండపంలో జరుపబడినది. జిల్లాలో అన్ని ప్రాంతములనుండి పంచాయితీ ఉద్యోగులు సభకు విచ్చేసినారు. "పంచాయతీరాజ్యం" పథకపై పంచాయతీ శ్రీ చిత్రరావూరు నాగభూషణరావుగారు మహాసభకు ప్రారంభించిరి. జిల్లా ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యస్.సూర్యనారాయణ అధ్యక్షత వహించిరి. శ్రీ యస్. విఠల్ స్వాగతం చెప్పారు. సమాఖ్యను ప్రారంభిస్తూ శ్రీ చిత్రరావూరు నాగభూషణరావుగారు, ఉద్యోగులు కదుపమర్థతతో నిజాయితీతో వ్యవహరిస్తూ సర్పంచులకు హృదయ పూర్వకముగా తోడ్పడవలెనని ఉద్బోధించిరి. సంఘమునందు ఐకమత్యము ప్రధానమనియు సంఘ కార్యక్రమములను నిర్దుష్టముగ నిర్వహించి పంచాయితీ ఉద్యోగుల స్థితిగతులు అవి అభివృద్ధి చేయవలసినదిగా హెచ్చరించిరి. పంచాయితీ ఉద్యోగుల జీతముల గురించియు,సర్వీసు నిబంధనలు గురించియు తీర్మానములు గావించిరి. పంచాయతీ రాజ్య విధానమునకే మూలకందమగు గ్రామపంచాయితీల నిర్వహణము నందు ప్రధాన పాత్ర వహించుచున్న పంచాయితీ ఉద్యోగుల జీతములను పెంచవలసిన ఆవశ్యకము గురించి ప్రభుత్వమునకు, పే కమిషన్ కు ఒక మెమొరాండమ్ సమర్పించుటకు తీర్మానించడమైనది. పశ్చిమ గోదావరిజిల్లా ఉద్యోగుల సంఘమునకు ఈ కింది వారితో మాతృక కార్యవర్గమును ఎన్నుకొనడమైనది.

అధ్యక్షుడు: శ్రీ యస్. సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు: శ్రీ వి. లక్ష్మీనారాయణ కార్యదర్శి: శ్రీ సి. నారాయణరావు సంయుక్త కార్యదర్శి: శ్రీ కె. జి. కె. ఆచారి, కోశాధికారి శ్రీ వై. వి. లక్ష్మీనరసింహం.

బస్సు కింద పడి బాలుని దుర్మరణం

మార్కాపురం సంఘటన

మార్కాపురం, మార్చి 4: గతనెల 27వ తేదీ సాయంకాలం యూ పట్టణం వెలుపల పాలిమేరలో విసుకొండనుండి వేస్తవారపు పేట వెళ్లే బస్సు వచ్చుచుండగా ఆకస్మికంగా 10 సంవత్సరములు పిల్లవాడు పరుగెత్తుచూ దానికిందపడి వెంటనే మరణించాడు.బాలుడు మరణించగానే డ్రయివరు పోలీసు స్టేషనుకు వెళ్లి హాజరయ్యాడు. పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి.)

చిలుమూరు 'గురుకులం' వార్షికోత్సవం

చిలుమూరు, మార్చి 4: "శ్రీ రాజు గ్రామీణ కళాశాల (గురుకులం) 18 వ వార్షికోత్సవము ఇటీవల ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యులు శ్రీ యస్. సంజీవదేవ్ అధ్యక్షతన జరిగింది. విద్య, సభ్యత, సంస్కృతి భాష సౌందర్యములను గూర్చి వారు ప్రసంగించారు.

తదాని కళాశాలోపన్యాసకులు శ్రీ కె. తిరుపతిరాయుడు,శ్రీ వై.కృష్ణారావు, శ్రీ అచ్యుతరావ్‌గారలు కూడా ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ వందనసమర్పణ చేశారు.

భట్టిప్రోలులో నవగ్రహ ప్రతిష్ఠ

భట్టిప్రోలు, మార్చి 4: గుంటూరుజిల్లా అవతల్లోలాకా భట్టిప్రోలు గ్రామములో జెడ్డేపల్లి, భట్టిప్రోలు గ్రామ పద్మశాలి బహుత్తమ సంఘమునకు చెందిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి దేవస్థానములు విఘ్నేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర "నవగ్రహప్రతిష్ఠలు" నిన్న ఆదివారం 11.19నుండి అత్యంత వైభవముగా జరుపబడెను. ఈ ప్రతిష్ఠలు పద్మశాలి సంఘం వారిచే జరుపబడినవి.

—:o:—

గుడివాడ కళాశాల సంస్కృత భాషాపరిషత్తు వార్షికోత్సవం

గుడివాడ, మార్చి 5: గుడివాడ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల సంస్కృత భాషా పరిషత్తు వార్షికోత్సవం ఇటీవల కళాశాల ఆవరణలో జరిగినది.సంస్కృతం హిందూ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ కొప్పరపు ప్రసాదరాయకులవారి సంస్కృత భాషా ప్రాశస్త్యమును గురించి వివరించిరి.

ప్రముఖ న్యాయవాది శ్రీ గడ్డమణుగు వేంకటరావ్‌గారు ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. గోపాలకృష్ణ కార్యదర్శి నివేదిక చదివారు.

కళాశాల అధ్యక్షులు డా. వై. వెంకటేశ్వరరావు సంగీత గానం చేసిన కుమారి డి. శారదా, లలిత లకు రజతపాత్ర బహూకరించారు. శ్రీ మేడుగోపాలరావు వందనసమర్పణ చేశారు.

వివాహము

భీమవరం, మార్చి 4: శ్రీ వి. పాపయ్యరావు (రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ హైదరాబాదు) కుమారుడు చి. పారిశ్యంగారి బిల్‌కు, శ్రీ పిల్లారిసెట్టి రామారావునాయుడు కుమార్తె చి. సౌ. వెంకటరమణకుమారికి నిన్న స్థానిక వర్తక సంఘ భవనంలో వివాహం జరిగింది. బంధుమిత్రులు పెక్కురుగుండెలు వధూవరులను ఆశీర్వదించారు.

పలుచోట్ల కొత్త శాసన సభ్యులకు సన్మానాలు

గుడివాడలో

గుడివాడ, మార్చి 2: శాసనసభకు ఎన్నికయిన శ్రీమతి ముసునూరి మహాలక్ష్మి, పార్లమెంటుకు ఎన్నికయిన శ్రీ మూగంటి అంజిబాబు గౌరవార్థం గుడివాడ లయన్సు క్లబ్ వారు తేనీటివిందొసగి సన్మానించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. వి. శర్మ అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుచూ లయన్సు క్లబ్ రాజకీయములకు అతీతమైన సంస్థ అనీ, దానికి ప్రజాసేవయే ముఖ్యమని, పిల్లకోబడిన వీరిరువురిని ప్రజాప్రతినిధులుగానే పరిగణిస్తూ సన్మానించబడినారని తెలిపారు. డా. టి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గుడివాడ పట్టణంలో అత్యవసరమగు రైల్వే ఓవర్‌బ్రిడ్జి, మురుగు నీటి పథకం, మొదలగు ప్రజాహిత కార్యములలో ఈ ప్రతినిధులను కృషి చేయవలసినదిగా కోరారు. శ్రీమతి కమ్మూరిబేబి,సంకినీడుగార్లు తమకిచ్చిన సన్మానమునకు కృతజ్ఞత తెలుపుచూ పెద్దల సూచనలను పాటిస్తామన్నారు (స్వ. వి.)

కవుతరం

ముదినేపల్లి నియోజకవర్గంలో గెలుపొందిన ఇండిపెండెంటు అభ్యర్థి కాజరామనాథంకు కవుతరం గ్రామంలో సన్మానం జరిగింది. పూర్లేగింపులో జయధ్వానాలు చేస్తూ వందలాది గ్రామస్థులు పాల్గొన్నారు. పాటి బహిరంగసభకు గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీ చావరాల సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. తాళ్ళూరి పంగపతిరావు 1920 నుంచి నేటివరకు లాసెంబ్లి ఎన్నికలలో యీ గ్రామం నిర్వహించిన ప్రముఖ పాత్రను వివరించారు. ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంటుగా నిలబడిన మరొక అభ్యర్థి యీ గ్రామవాసులైన కామారి వెంకటసుబ్బారావుగారు శ్రీ రామనాథంగారిని అభినందించారు. గుడివాడ పంచాయితీ సమితి అధ్యక్షులయిన యెర్నేనివెంకటేశ్వరరావుగారు తర్వాత ఉపన్యసించారు. రామనాథంగారు తనకు వోటు యిచ్చి అత్యధిక మెజారిటీ సంపాదించిపెట్టిన యీ గ్రామస్థులకు ఋణపరితీతిని కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

తుని శ్రీరాజాబుల్లిబాబుగారికి సన్మానం

తుని పురపాలక ఉద్యోగులు నాల్గవవర్గీయము శాసనసభ్యులుగా ఎన్నికైన శ్రీ రాజా వత్సవాయ వెంకట కృష్ణంరాజు బహద్దరు (శ్రీ రాజా బుల్లిబాబు) గారిని సన్మానించారు.

పుర ప్రముఖులు, పురపాలక సంఘ ధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు విచ్చేసిరి. అల్పాహారవిందు అనంతరం సభకు తుని హైస్కూలు ప్రధానోపాధ్యాయులైన శ్రీ పులుగుర్తు రత్నంపంతులు అధ్యక్షత వహించారు. మున్సిపల్ కమిషనరు శ్రీ డి. వెంకటేశ్వరరావు (శ్రీ రాజాబుల్లిబాబుగారిని, అధ్యక్షులవారిని పుష్పమాలాలంకృతులు చేశారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ ఎ. విద్యాధరబ్బాయలు తాము రచించిన అభినందన పద్య 'పంచరత్నములు' చదివినారు.

బందరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఖరారీ

(స్వకీయ విశేషిని)

బందరు, ఫిబ్రవరి 24: బందరు అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ పెదగింగు లక్ష్మణరావును గొప్ప పూరేగింపుతో బ్రాయండు, మేళ తాళాలతో, శ్రామిక ప్రజల కరతాళము, టపాసుల పేలుడ్యాలతో పట్టణంలో పూరేగించారు.

శ్రీ వేమూరి వెంకటరత్నం మిల్లువద్దనుండి బయలుదేరిన ఈ పూరేగింపులో పదివేలమంది ప్రజానీకం పాల్గొన్నారు. 2 ఫర్లాంగుల పొడవుగా కార్లు, రిక్షాలు, లారీలతో పూరేగింపు సాగుతుండగా రూపాయి నోట్ల దండలు శ్రీ లక్ష్మణరావుకు, పిరి విజయానికి కృషి చేసిన ప్రముఖులతో ఒక రైస్ శ్రీ నాయుడు నాగేశ్వరరావుకు అభిమానులు సమర్పించారు.— దారి పొడువున పుష్పమాలలతో, పూలవర్షం కురిసింది.

కాంగ్రెసు నిలయమైన బందరు పట్టణములో ఈ అధికార పార్టీ అభ్యర్థి విజయానికి కృషిచేసినవారు బహు తక్కువగా ఉన్నారు. వీరిలో ప్రముఖులు సర్వశ్రీనాయుడు నాగేశ్వరరావు, కోకాపనకాలు, విష్ణుకోట ధర్మారావు, పేర్ని కృష్ణమూర్తి, యస్. భక్తవత్సలం, విష్ణుకోట రామలింగం, ఉప్పరపల్లి కృష్ణయ్యచౌదరి ముఖ్యులు— వీరి కృషి ఫలితమే కాంగ్రెసు విజయం సాధించింది.

—:o:—

డాక్టర్ డి. వి. ఎ. ఆచార్య సంతాప సభ

రేపల్లెలో వైశ్యభానస మండలి సమావేశం

రేపల్లె, ఫిబ్రవరి 4: రేపల్లెలోని హాయగ్రీవ విద్యాపీఠములో ఇటీవల తాలూకా వైశ్యభానస మండలి సమావేశము జరిగింది. సభకు శ్రీమాన్ పల్లారి విభుసభ్యాచార్యులు అధ్యక్షత వహించారు. సంఘసభ్యులు డాక్టరు డి. వి. ఎ. ఆచార్య. అకస్మిక మరణమునకు పామరభారతి తెలుపుచు వారి ఆత్మకు శాంతి కలుగవలెనని ప్రకటించారు. డాక్టరు. ఆర్. కృష్ణస్వామి అయ్యంగారు మాట్లాడుచు డా.ఆచార్య గుణ విశేషాలను ప్రస్తుతించారు. "చిత్రజగతి" ఉత్తమ గ్రంథాన్ని రచించారని దానికి1951—52 లో తెలుగుభాషా సమితివారు ఉత్తమ గ్రంథముగా నిర్ణయించి ప్రభుత్వ పారితోషికమిచ్చారని తెల్పారు. సంఘం కార్యదర్శి సందనసమర్పణతో సభ సమాప్తమగినది. (స్వ. వి.)

శ్రీ ఇంద్రమల్ హోత్ర

సింహావలోకనం: కేంద్రంలో పార్టీ నాయకత్వం

ఎన్నికలలో బ్రహ్మాండమైన వోడిపోవడాలు సంభవించిన అనంతరం ప్రధాన మంత్రి ఎన్నిక విషయం కాంగ్రెస్‌పార్టీ ఒక నిర్ణయానికి త్వరగా రాగల్గింది, కాని పాత పార్లమెంటును రద్దుచేయడానికి సంబంధించిన నిర్ణయం మాత్రం జరగవలసినంత త్వరగా జరగలేదు. అయితే ఆలస్యంగా అయినా దానిని రద్దు చేసినందుకు సంతోషించవలసిందే. అంతకీ ఈ పాత పార్లమెంటును గురించి ఇక్కడ చెప్పుకోకుండా విడవరాని విషయాలు కొన్ని ఉన్నాయి.

ఆ పార్లమెంటు సమావేశాన్ని జరిపించాలన్నదానిని నిర్ణయం ఎప్పుడో, డిశంబరులో జరిగింది. ప్రభుత్వ గరిష్ఠ కార్యదర్శులతో కూడిన సంఘం ఈ నిర్ణయాన్ని చేసింది. ఆ పార్లమెంటును సమావేశపరచరాదని ఇప్పుడు అర్జి నెన్స్ జారీ చేయడానికి ఏమి కారణాలు చెప్పబడినవో, ఆ కారణాలు, ఆ నిర్ణయంచేసినప్పుడు రాగా, వానిని త్రోసి అవతల పారవేశారు. ఒక్క చేతి పూపుతో ఆ కారణాలు అప్పుడు ప్రక్కకు నెట్టివేయబడినాయి. అసలు ఆ పార్లమెంటును సమావేశపరచడం ఆలోచనే జరిగివుండవలసిందికాదు. అయితే ఆ నిర్ణయం అప్పుడు జరిగింది. అంతవరకు "బూరాక్రాట్"సు కాదనటం సబబే, కాని వారిని పూర్తిగా తొగడడము, ఖండించడము మాత్రం చెయ్యకూడదు. అందుకు కారణం వుంది. ఆ గడిష్ఠ కార్యదర్శులు సిఫార్సు మాత్రం చేశారు. ఆ సిఫార్సును మంత్రి మండలి ఆమోదించింది. ఒక్క నిమిషంకూడా ఆ సిఫార్సును గురించి ఆలోచించలేదు.

ఆ తర్వాత కొన్ని పరిణామాలు సంభవించాయి. అందుకు అయావుబాధ్యతమండిఈబూరాక్రాట్లు— తప్పించుకోలేదు. పాతపార్లమెంటు సమావేశాన్ని అంటూ జరిపితే, సంభవించే సర్వ పరిణామాలు బాగా కళ్లకు కన్పిస్తూ వచ్చిన సందర్భంలోకూడా, వారిలో చలనం లేదు. వారు కదలలేదు. పైగా వారి గరిష్ఠోద్యోగులు, వ్యాయతాన్ని నిపుణులు కలిసి ఆ పాత పార్లమెంటు సమావేశం జరపక తప్పదు— అన్న సలహాను ప్రభుత్వానికి మారిపోస్తూ



హుం! ఇక ఎవరిని ప్రధానిని చేయడం?'హిందుస్తాన్ టైమ్స్' సౌజన్యంతో

ఏకగ్రీవంగా ఎంచుకోవాలి, ఐకమత్యం అవసరం, ఈ మొదలైన మాటలు అసలు సమస్య నుంచి తప్పించుకోడానికి, ఆ సమస్యను మాటిగా ఎదుర్కొనకుండా ఉండడానికి ఉపకరణాలుగా ఉపాయాలుగా మాత్రం వీరికి ఉపయోగ పడుతున్నాయి. ఇప్పుడు ఆ మాటలకు ఏట్టిబలగి ఇటూ ఉంది.

ప్రజాస్వామ్య ధర్మాన్ని అనుసరిస్తున్న రాజ్యాలలో మామూలుగా ఏమి జరుగుతుందీ అంటే, ఎన్నికలు పోయి ముందు అచ్చటి రాజకీయ పక్షాలు తమ తమ నాయకులు ఎవరో నిర్ణయించుకుంటాయి. ఆ ఎన్నికలలో ఏ పార్టీ గెలిస్తే, ఆ పార్టీ నాయకుడు ప్రధాన మంత్రి అవుతాడు. విజయం పొందని పక్షం నాయకులు పార్లమెంటులో ప్రతిపక్షం వాయకుడు అవుతాడు. ఇది సహేతుకమైన, తర్కసమ్మతమైనదర్శన. కాని మన కాంగ్రెస్ పక్షానికి ఇది "అభారతీయంగా" కనిపించింది. ఆ పద్ధతిని కాంగ్రెస్ తిరస్కరించింది. ఇందులో ఆశ్చర్యానికి కారణం లేదు. కాని ఈ జరిగిన ఎన్నికలలో పార్టీ పూర్వపరిపాలనం అయిపోయిన తర్వాతకూడా యీ కాంగ్రెస్ పార్టీకి మనస్సు ఉపశమించి, ఏమి పని చేస్తే సవాతుకంగా ఉంటుందో ఆ పని చేయడానికి కూడా ఇంకా సంసిద్ధం కావడంలేదు, ఇదే ఇచ్చట పరీ ఆశ్చర్యాన్ని చేకూర్చే విషయం.

ఇప్పుడు ఏయే నాయకులతో కాంగ్రెస్ కార్యవర్గం అంటూ ఏర్పడి ఉన్నదో, ఆ నాయకుల కర్తవ్యం పరిమితమైంది. అది ఏమిటో విస్పష్టంగా గోచరిస్తున్నది. ఈ కార్యవర్గం చేస్తే ఒక పని చేసి ఉండవలసింది. పార్టీని రూపొందిస్తూ, శ్రీమతి గాంధి నాయకురాలుగా అంగీకరించి ఆమెకు ఏకాభిప్రాయమైన జాబితాని నిర్వహించవలసింది ఒక అదేశాన్ని జారీ చేసి ఉండవలసింది. అప్పుడు అవసరం— ఈ ఎన్నికల అనంతరం ఏ పరిస్థితి ఏర్పడినదో, ఆ పరిస్థితిని తట్టుకోడానికి అనువైన పద్ధతి ఆమెకు కుదిరి వచ్చేది. మన ఇట్లా చేయడం తగదు అనుకుంటే, అప్పుడు యీ కాంగ్రెస్ కార్యవర్గం ఖచ్చితంగా, స్పష్టంగా, నిర్మొహమాటంగా ఇప్పుడు దేశంలో పరిస్థితి మారిపోయింది కాబట్టి, కేంద్రలో ప్రభుత్వ నాయకత్వం తప్పకుండా మారిపోవాలి అని చెప్పి ఉండవలసింది.

ఒకవేళ కాంగ్రెస్ కార్యవర్గం, ఏకమొత్తంగా శ్రీమతి గాంధిని బలవరచ నవసరం దన్న ఆదేశం ఇచ్చుంటే అనుకుందాము. అప్పుడు కూడా శ్రీ మొరార్జీదేశాయి వాయకత్వం విషయంలో తనకు ఉన్న హక్కును నడంగా పెట్టి పోరాటం సాగించే ఉండేవారు. ఎట్లా కాక, వాయకత్వములో మార్పు అవసరమని ఈ కార్యవర్గం గమక నిశ్చయించి ఉంటే, అప్పుడు శ్రీమతి గాంధి ఆ నిర్ణయాన్ని ఎంత మాత్రమూ గణించి ఉండేవారుకాదు.

ఇది ఇట్లా జరుగుతుంటే అన్న విషయం తెలుస్తూనే ఉన్నా, పరి పంథా కలిసి సమిష్టిగా నిర్ణయించిన వాయకత్వ అభ్యర్థి ఎవరు ఉన్నారో, ఆ అభ్యర్థికి అనుకూలంగా పార్టీలో ఒక విధమైన సమీకరణం జరగడం అన్నది ఒకటి వచ్చేది. ఇప్పుడు అటూ జరిగే ఆస్కారం లేకుండా పోయింది.

• • •

ఇప్పుడు ఈ రెండు రకాలయిన నిర్ణయాలలో ఏ రకమైన నిర్ణయము జరగలేదు గనుక, ఈ వాయకత్వ సమస్యను గురించి లాటీ పద్ధతి ప్రచారం, ఎత్తులు వేయడం, పాటు చేరాలు ప్రారంభమవుతున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ఏ విధంగాను నిర్ణయించుకోలేని విషయం. చూస్తూ ఉంటే, ఇప్పుడు నాయకత్వపు పోటీ వ్యవహారం పూర్వంకన్న భయంకరంగా పోగొట్టు కన్పిస్తూ ఉంది. ఇక రాజకీయ జోక్యులు పూర్తిగా తలమానిక సమస్యలు అయితే తప్ప, ఇంతవరకు వారు తెలుపుతున్న దాన్ని బట్టి ఇక్కడ చలాసటి ఉన్న భావాన్ని బట్టి శ్రీమతి గాంధి యీ పోరాటంలో వెగ్గ అవకాశాలు అధికంగా ఉన్న విధంగా కన్పిస్తూ ఉన్నాయి. అయితే ఆమెకు ఇప్పుడు 1966 జనవరిలో వచ్చినట్టుగా అంతటి మెజారిటీ రాక పోవచ్చు. కాని అయింపడం మాత్రం భాయం అంటున్నారు. ఈ పరిస్థితిలో కాంగ్రెస్‌లో చీలికలు అంటూ రాకుండా చేయడం ఎట్లాగో ఎవరికీ తెలియకుండా ఒక అదే విధంగా కేంద్రంలో పార్టీమైన, మరొకమైన ప్రభుత్వం ఎట్లా సంభవమో కూడా అర్థం కాకుండా ఉంది.

ఇప్పుడు ఇక్కడ ఒక్క విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పవలసివుంది. క్రిందటిసారి నాయకత్వపుపోటీలో వోడిపోయిన అనంతరం వుంచి, శ్రీ దేశాయ్ ప్రవర్తన అత్యంతమగు గొప్పగా ఉంది. ఆయన హుందాతో, క్రమశిక్షణతో ప్రవర్తించారు. కాని అందువల్ల పరిస్థితిలో మార్పు అట్టే రాలేదు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఒకవర్గం—అదు పార్టీ మెజారిటీ పార్లమెంటులో ప్రమోండంగా వున్నవరిస్థితిలో కూడా— అదే విధంగా ఉంటూనే వుంది. ఇప్పుడు ఈకొత్తపార్లమెంటులో అదే పరిస్థితి కాంగ్రెస్‌పార్టీలో ఏర్పడితే అంతకన్నా ప్రమాద భూయిష్ఠమైన పరిస్థితి ఇంకోటి వుండదు. ప్రతిపక్షాల బలం పెరిగింది. వారిలో మంచి శక్తిమంతులుకూడా వున్నారు. మరి కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు ఆ విధంగా చెప్పలేము. పూర్వం ఇది ఎంతంతమాత్రం, ఇప్పుడు ఘోరం.

• • •

ఇన్ని కారణాలమూలంగా కాంగ్రెస్‌పార్టీ పెత్తందార్లకు, వారు అనుసరిస్తున్న పద్ధతి పలన కలిగే పరిణామాలు తెలియవని అవలేము, అంతటి అమాయకులలో వారు పడ్డారని అనలేము, అయితే ఈ పద్ధతిని ఈ పెత్తందార్లు ఎందుకు అవలంబించారు అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. అది ఉదయించడం సహజం.

ఇందుకు వారి ఉద్దేశాలు ఏమో, అవి ఒక్క తీరులో వున్నాయని చెప్పలేము. అవి అన్నీ మిశ్రమంగా వుండివుంటాయి. ఇచట వైయక్తిక వ్యవహారం కూడా పని చేసి వుంటుంది. ఆత్మాశ్రయమైన పద్ధతిలో ఈ పెత్తందార్లు ఆలోచన చేసివుంటారు. అందువేతనే ఇప్పుడు వెనక్కు మరుదుకు పోగడం జరుగుతున్నది. ఎన్నికలలో వోడిపోయినవారున్నారులే, వారి సమస్యలు తీగ్రమైనవేవ తాటిమైనన్నా, ఒక పద్ధతిలో, ఒకతీరులోపని చేసే శక్తిని కోలుపోయినవారు తమ పని చేసి శక్తిని కోలుపోయినవారు దేశంలో ఎదుర్కొనవలసివున్న కష్టమైన కాలాన్ని విభాయించుకుంటారుగదా అన్న ఆలోచనా పెరుగుతోంది. అవతలివైపు చూస్తే ఇప్పుడు కాంగ్రెస్ ఏ రకమైన అవస్థలో పడిపోయిందో, ఆ అవస్థలోంచి దాన్ని ఉద్ధరించగలవాడు శ్రీ మొరార్జిదేసాయి అన్న విషయం స్పష్టం అవుతున్నది. కానిఈ పరిస్థితిఇప్పుడు ఆయనకు అందని ఆమోదయోగ్యదిగా చేయలేకపోవడం కూడా ఇచ్చట వున్నది.

ఈ రెండూ, రెండు ముఖ్య విషయాలు ఈ రెండు విషయాలున్నా, ఇప్పుడువున్న పరిస్థితి ఎటువంటిదోచక్కగ ప్రదర్శిస్తున్నాయి శ్రీమతిగాంధి ప్రధానమంత్రిగా ఉండటాన్ని తమపార్టీ ఏ రోజునైనా అడ్డుకుంటుంది అని శ్రీ అన్నారుర్లె అదనే అన్నారు. మరి శ్రీమతి గాంధిని అతి ఎక్కువగా బలపరుస్తున్నవారిలో ఒకరైన పండిత డి. పి. మిశ్రా, ఇంకోపంక శ్రీ మొరార్జి దేశాయి, శ్రీమతిగాంధి డిక్టేటర్‌గా పని చేయిస్తున్నారు చూడడానికి, లక్ష్యం ఆమె ప్రభుత్వానికి బలం లభించేట్లు చేయడానికి బహుమతిగాలయిన విధంప్రయత్నాలు చేస్తున్నారు.

ఇప్పుడు దీనిలోమనం యీ నాయకత్వపు పోటీకి సంబంధించిన వ్యవహారంలో అత్యంత విచారకరమైన సంగతిని ఒకదాన్ని దర్శిస్తున్నాము. శ్రీ మొరార్జిదేశాయి ఉన్నారంటే ఇప్పుడు ఆయన వయస్సు71 సంవత్సరాలు. ఆయన కాక, ప్రస్తుత ప్రధానికి ప్రత్యామ్నాయంగా, కాంగ్రెస్ పార్టీకి వేరే మనిషి కన్పించడం లేదు. శ్రీ చవాన్ పేరు అడపాదడపా వినవస్తున్నదే గాని. అది ఇంకా గుసగుసల స్థాయిలోనే వుంది. శ్రీ జగ్జీవన్‌రామ్ ఉన్నారంటే, ఆయన ఎప్పుడైనా ప్రధానిపదవి నిర్వహించడానికి సంసిద్ధ కాని కేంద్ర కార్మిక మంత్రి ఈ ఆశపు మనం ఇచ్చట ఎక్కువగా పట్టించుకోవలసిన లేదు. శ్రీ చవాన్ ఉన్నారంటే అయన తాను ప్రధానమంత్రి పదవికి పోటీ స్థానంలో లేనని స్పష్టంగా చెప్పివున్నారు. అట్లు కాదు. శ్రీ చవాన్‌కూడా ఈపోటీకి ఒక అభ్యర్థినని మనం అంగీకరించినా ఈ వాయకత్వ అన్వేషణ వెల్లెవ్‌హంగెన్వీ ప్రాపిన పుస్తకంలోని పుటలలో వున్న అంశం విషయాన్ని దాటి పోవడం లేదు. "నెహ్రూ తర్వాత ఎవరు?" అని వ్రాశారు. అది వ్రాసి ఇప్పటికి ఏడు సంవత్సరాలైంది. ఆ ప్రశ్నకు ఇంతవరకు సమాధానంకుదర లేదు.

• • •

ముక్తాయింపు: ఎపిక్స్‌పట్లో ఈ మాట విన్పించింది,:"భారతదేశంలోప్రతికులవోటర్లు చెప్పిన తీర్పుకు— పాటించి సర్దాలి చేయాలి, అంటే ఆ సత్రికలు కలిసిన చేయదగినవని ఒకటి ఉంది. అది— తమ వ్రాసే సంకల్పాలలో మంచి, కాంగ్రెస్ అధిక్ష్య వర్గము అన్న పద బంధాన్ని వదిలిపెట్టడం"

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

అవినీతికి ప్రతినిధి పాటిల్

కృష్ణమీనన్ నిశితవిమర్శ

బొంబాయి, మార్చి 5: శ్రీ యస్. కె. పాటిల్ తమ రాజకీయ జీవితమంతా అవినీతికి ప్రతినిధిగావేవున్నారని, ఇప్పుడూ అయన దృష్టి ధనసంపాదనపైనే వుంటుందని, మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విన్నయిక్కడ అన్నారు.

దక్షిణ బొంబాయి పియోజకవర్గంనుంచి పాటిల్ శ్రీ పాటిల్ వోడిపోవడం ప్రమంత్రి ప్రజలందరి గొప్పవిజయమనీఅయనపడ్డాటిదారు.

దేశపు గౌరవ ప్రతిష్ఠలను సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ శక్తులకు అమ్మిన అధికవృద్ధి నిరోధక శక్తులు అంతానికి, శ్రీ పాటిల్ పరాజయంనాది పలుకుతున్నదని అయనన్నారు.

శ్రీ పాటిల్‌దు ప్రజలు యింతగా చావుదెబ్బ కొట్టడం తమకు చాలా ఆనందం కలిగిస్తూన్నదనీ, అంతేకాక అయనను వోడించిన వ్యక్తి నిజంగా ప్రజలకు చెందినవాడు కావటం మరింత ఆనందకరంగా వున్నదని శ్రీ మీనన్ చెప్పారు.

మామూలుగా తాను వ్యక్తిగత విమర్శకు యిష్ట పడమని, అయితే మామూలు మనుషులకు 'మించిన స్థాయిలో వున్న' వారిని 'ప్రత్యేకించి పేర్కొనవలసి' వుంటుందనీ శ్రీ మీనన్ అన్నారు.

దక్షిణ భారతీయులు అధిక సంఖ్యలోవున్న ధార్వీలోతమ అభిమాన మలు ఏర్పాటుచేసినవింధులో ప్రసంగిస్తూ, కిసేన దాని కార్యకలాపాలు దేశ ఐక్యతకు తీవ్ర ప్రమాదకరంగా వున్నవన్నారు. ఈ సేన చట్ట వ్యతిరేక చర్యలను నిర్భయంగాచేయటానికి పోలీసులు ఎట్టి చర్యలు నైనా కొనకపోవటం వింతగా వున్నదన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తులను నిరోధించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పార్లమెంటు వెలువల తాము అభివృద్ధి నిరోధక అనే పేరిట రశక్తులపై పోరాటం కొనసాగిస్తామని, సోషలిజం, ప్రజాస్వామ్యం, ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తామని చెప్పారు.

(యు. ఎస్.ఐ.)

పాట్నా, మార్చి 4 : బీహార్ కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకుడుగా పాత కాంగ్రెస్ వర్గంలోని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ మహేష్ ప్రసాద్‌నిన్నా నిన్న ఎన్నికయ్యారు.

** దినఫలం **

సూతన వ్యవహారాలకు : మార్చి 6 సోమవారం—తిథి పంచిది. మధ్యాహ్నం గం. 11—35 వరకు నక్షత్రం పంచిదికాదు. తరువాత పంచిది. 7 మంగళవారం—తిథి పంచిదికాదు. నక్షత్రం పంచిది.

ప్రయాణాలకు: మార్చి 6 సోమవారం—తిథి పంచిది. మధ్యాహ్నం గం. 11—35 వరకు నక్షత్రం పంచిదికాదు. (ఉత్పాతయోగం పంచిదికాదు) తరువాత సామాన్యం పృత్యుయోగం పంచిదికాదు)

7 మంగళవారం—తిథి పంచిదికాదు. మధ్యాహ్నం గం. 2—6 వరకు నక్షత్రం సామాన్యం (మానసయోగం పంచిది) తరువాత పంచిది (లంభయోగం పంచిదికాదు) (నర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం: మార్చి 6—అప్పుడప్పుడు కొద్ది చికాకులు కలిగినా, అన్ని వ్యవహారాల్లోనూ సంవత్సరాంతానికి తగినంత అభివృద్ధి సాధించగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో మిత్రుల సహకారం లభిస్తుంది. వృత్తిలో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు. ఉద్యోగంలో మీకు ముప్పుమందు ఉపయోగించగల మార్పులు వస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాంఘిక వ్యవహారాల్లో మీకు గౌరవాన్ని పొందగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప బేధాభిప్రాయాలు వస్తాయి. విద్యార్థులకు కొంచెం శ్రమ మీద క్లాసు రానచ్చును.

6-3 1967 సోమవారం

(శక. సం. 1888 ఫాల్గుణమాసం 15)

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీకుక్షి రాణించగలదు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే మధ్యాహ్నం బాగా ఉంటుంది.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు సమస్యలు సమస్యల్ని వ్యతిరేకించగల ప్రమాదం ఉంది ప్రయాణాల్లో శ్రమకు గురికాగలరు. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. కృత్తికా నక్షత్ర జాతకులు మధ్యాహ్నం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన సమస్యలు యీ దిన పూర్త

* రాజధాని వార్తలు *

డబ్బాలలో భద్రపర్చిన ఆహారం ఎగుమతి

సాధక బాధకాలపై శ్రీ కె. యు. పటేల్ వివరణ

హైదరాబాదు, మార్చి : విదేశాల నుంచి అవసరమైన యంత్ర సామగ్రి లభించే పక్షంలో భారత నుంచి డబ్బాలలో భద్రపరచబడిన ఆహార ఎగుమతిని ఏడాదికి ప్రస్తుతం చేస్తున్న 2 కోట్ల విలువ గల స్థాయి నుంచి మూడేళ్లలోరు 10 కోట్ల మేరకు పెంచవచ్చని, అఖిలభారత ఆహార పరిరక్షక సంఘం (పుడ్ ప్రిజర్వర్స్ అసోసియేషన్)అధ్యక్షుడు శ్రీ కె. యు. పటేల్ నేడిక్కడ తెలియ చేశారు. విదేశాల నుంచి ఎగుమతి చేసుకోవలసిన యంత్రసామగ్రి విలువ ఏటా సుమారు రు 20 లక్షలు మాత్రమే ఉంటుందని చెప్పారు.

ప్రస్తుతం దేశంలోరు 15 కోట్ల విలువ గల కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలు క్యానులలో భద్రపరచబడుతున్నవని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ పటేల్ తెలియ చేశారు. అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్సు హాంగ్‌కాంగ్, రష్యాలు మన దేశం నుంచి క్యానులలో భద్రపర్చిన ఆహారమును దిగుమతి చేసుకొంటున్నవని ఆయన చెప్పారు.

అమెరికాలో 94 శాతం ఫలాలు క్యానులలో భద్రపరుచబడగా, ఈ దేశంలో శాతం కూడ భద్రపరచటం జరగటం లేదు నిజమయిన అన్నారు. అయినా 1954లో రు 3 కోట్ల విలువ మేరకు ఈ రకంగా ఆహారం భద్రపరచటం జరగగా, ఇప్పుడు రు 15 కోట్ల మేరకు డబ్బాలలో భద్రపరచటం జరుగుతోందని అన్నారు. ప్రస్తుత ఉత్పత్తిలో 20 శాతం సైనిక దళాల వినియోగానికి వెడుతున్నది.

గుర్తింపబడిన పరిశ్రమ రంగంలో సుమారు రు 2 కోట్లు, గుర్తించబడని రంగంలోరు 2 కోట్లు మొత్తం పెట్టుబడి ఖర్చు చేయబడుతున్నదని ఆయన అన్నారు.

85 శాతం విభాగాలు నష్టంపై పడుతున్నవనీ, పండదార కూడ కానలేని పంతాలను, కానలేని నాణ్యతలను లభించటం లేదనీ ఆయన అన్నారు.

ప్రమాణికమైన రాంబాలు (ఆహారంలో ఉపయోగించే) రసాయన ద్రవ్యాలు లభించటం లేదన్నారు.

టిన్‌ప్లేటుల ధరలు, కైత్సే రవాణా ఖర్చులు చాల ఎక్కువగా ఉన్నవని తెలిపారు.

ఈ ఇబ్బందులన్నిటి గురించి భారత ప్రభుత్వ పరిపాలన మార్కెటింగ్ సలహాదారుకు విజ్ఞప్తులు పంపుకోటం జరిగింది అన్నారు.

అఖిలభారత పుడ్ ప్రిజర్వర్స్ అసోసియేషన్ 2వ వార్షిక సమావేశం రేపటి నుంచి ఇక్కడ జరుగుతోంది.

ప్రజాపతి సంఘం సభ్యులు (ప్రొఫెసర్ శాస్త్రి సమావేశమును ప్రారంభిం చేస్తారు.

—:o:—

పబ్లిక్ మోటారు రవాణా కార్మికుల వేతనాలు

సవరణ నిమిత్తం కమిటీ నియామకం

హైదరాబాద్, మార్చి 5: ప్రభుత్వ మోటారు రవాణా ఉద్యోగుల ఉద్యోగ పరిస్థితులను పరిశీలించి ప్రస్తుతం అమలులో వున్న కనీస వేతనాలను సవరణ చేయటం గురించి ప్రభుత్వానికి తమ సూచనలు ఇచ్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ క్రిందివారు సభ్యులుగా పై కమిటీ నియామకం చేశారు: డాక్టర్ ఎ. ఎస్. రావు (అధ్యక్షులు), శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ కాపని వెంకటరత్నం, శ్రీ లిర్డిచంద్ర చౌదరి, శ్రీ ఎమ్. ఎస్. రాజేంద్రన్, శ్రీ పైల వన్నాపయ్య, శ్రీ పి. రామకృష్ణారెడ్డి, శ్రీ వి. అనంతరామయ్య, శ్రీ ఎమ్. సెల్వపతి, వీరంతా సభ్యులుగా ఈ కమిటీలో నియమించారు.

అధికార రీత్యా కర్నూలు డిస్ట్రిక్టు లేబర్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎమ్. శేషరావు మార్చి కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. కమిటీ పర్యటన కార్యక్రమం ఈ క్రింది విధంగా ఉంటుంది:

మార్చి 4 వ తేదీన ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇన్‌స్పెక్టరు, ఎస్టాబ్లిష్‌మెంట్సు కార్యాలయములో కమిటీ సమావేశమై ఉద్యోగులు, యజమానులు సంఘాల విజ్ఞప్తులను ఆ మధ్యాహ్నం వింటారు. మార్చి 5 వ ఇమ్మంది వెడతారు. అక్కడ యజమానులు, ఉద్యోగుల యూనియన్‌ల విజ్ఞప్తి వింటారు తరువాత వరంగల్లులోని పెద్దపల్లి సందర్శిస్తారు. ఆ మధ్యాహ్నం కరీంనగర్ వెడతారు అక్కడ కార్యక్రమం ముగించుకొని, రాత్రికి నిజామాబాద్ వెడతారు. మార్చి 7 వ తేదీన నిజామాబాద్‌లో ఉద్యోగుల యజమానుల సంఘం విజ్ఞప్తులను విని, వర్కు పెర్మిట్సు సందర్శించి తరువాత హైదరాబాద్ వస్తారు.

పబ్లిక్ మోటారు రవాణా కార్మికుల కనీస వేతనాల సవరణ గురించి నిజమైనవి కమిటీ సభ్యులను కలుసు[illegible] నివేదనలు చేయవచ్చును.

బేరియం కెమికల్స్ కార్మికుల వివాదం

హైదరాబాద్, మార్చి 5 : ఖమ్మంజిల్లా రామపురంలోని బేరియం కెమికల్స్ సంస్థ కార్మికులకు యజమానులకు మధ్య వచ్చిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] కార్మిక శాఖకు నివేదించారు.

బర్మా నుంచి వచ్చిన భారతీయుల పునరావాసం

ఆంధ్రలోని కర్మాగారాలకు కేంద్ర పునరావాసశాఖ సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4—రాజమండ్రి నిర్మింపబడుతున్న సహకార మిల్లులో బర్మానుంచి స్వదేశం పంపివేయబడిన భారతీయులు 200 మందికి ఉపాధి కల్పించే నిమిత్తం, కేంద్ర పునరావాస మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయం చేస్తున్నది. నెల్లూరులో కూడ ఒక మిల్లుకు కేంద్ర పునరావాస శాఖ సహాయం చేయనున్నది. ఇందులో కూడ బర్మానుంచి వచ్చిన భారతీయులకు ఉపాధి కల్పించటానికి పని కల్పించారు.

రామగుండంలోని ఒక మాలుమిల్లు, ఆదిలాబాద్ జిల్లాలోని ఒక వ్యవసాయ క్షేత్ర పథకంలో కూడా తూర్పు బెంగాలు నుంచి వచ్చిన కాందిశీకులకు ఉపాధి కల్పించుటకు నిర్దేశించారు.

బర్మానుంచి, విశాఖ పట్నం రేవుకుగాని, మద్రాసు రేవుకుగాని 35 వేలమంది బర్మా భారతీయులు వచ్చారనీ, వారిలో చాలమంది ఆంధ్ర సంతతి వారనీ అధికార వర్గాలలో తెలుస్తోంది. వారిలో చాలమందిని జిల్లాలకు పంపడానికి ఏర్పాటు జరిగింది. వారికి పునరావాసం గురించి శ్రద్ధ తీసుకోవలసిందిగా కలెక్టరులకు ఉత్తర్వు చేశారు. ఇప్పుడు విశాఖ పట్నంలోని శిబిరంలో 2 వేల మంది కాందిశీకులకు తక్కువగా వుంటారు.

ఢిల్లీలో మితవాద కమ్యూనిస్టు సమావేశం

ఎన్నికల అనంతరం పరిస్థితి సమీక్షకు ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 5: భారతమితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యవర్గ మార్చి 6వ తేదీనుంచి ఎనిమిదవ తేదీవరకు సమావేశమవుతుంది. ఎన్నికల అనంతరము పరిస్థితిని సమీక్షిస్తుంది. కాంగ్రెసుకుమెజారిటీ లభించిన రాష్ట్రాలలో అనుసరించవలసిన విధానాలను రూపొందిస్తారు.

పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలోను అతివాద కమ్యూనిస్టులతో సమన్వయంగా వ్యవహరించడానికి మితవాద కమ్యూనిస్టులు యత్నించగలరని భావిస్తున్నారు.

ఉస్మానియా సంస్థానపు కుట్ర నిజాం

డాక్టర్ డి. ఎస్. రెడ్డి జోహార్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు నిన్న యూనివర్సిటీ వ్యవస్థాపకులు అయిన నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. నిజాం నిరాడంబరత, పండితత్వం, ఆదుర్యమును డాక్టర్ రెడ్డి ప్రశంసిస్తూ ప్రసంగించారు. 50 ఏండ్ల క్రితం ఈ విశ్వవిద్యాలయమును నిజాం స్థాపించారు.

నిజాంతో తమకు గల సంబంధమును సంస్మరించి వారి మృతి తమకు వ్యక్తిగతంగా గొప్ప విషాద సంఘటన అని డాక్టర్ రెడ్డి అన్నారు.

డాక్టర్ గాతమ్ మాథుర్, శ్రీ పి. వి. రాజగోపాల్ కూడా నిజాం గుణ విశేషాలను కీర్తించారు.

నిజాం మృతికి గౌరవంగా సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది.

ఫిబ్రవరినెలలో 92 క్షేత్రప్రసారాలు

హైదరాబాద్, మార్చి 5 : 1967 ఫిబ్రవరినెలలో ఆకాశవాణి అధికారులు గ్రామీణ ప్రసారాలలో భాగంగా వివిధ అంశాలపై 92 రేడియో గ్రామీణగోష్ఠులద్వారా కార్యక్రమాలను నిర్వహించారు. వీటిని విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలనుంచి ప్రసారం చేశారు. ద్రాక్ష పెంపకం, పండ్ల నిల్వ, రసాయనిక ఎరువుల వినియోగం, కొత్త పిత్తనాల వినియోగం, కూరగాయల ఆధికోత్పత్తి, పెల్లం ఉత్పత్తి, పీడల నివారణకు చర్యలు మొదలైనవాటిపై ఈ గోష్ఠులు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1015 క్షేత్రసంబంధమైన గోష్ఠులు వున్నాయి.

—:o:—

ఒరిస్సా శాసన సభా కాంగ్రెసు

నాయకత్వానికి త్రిపాఠీపోటీ

భువనేశ్వర్, మార్చి 4— ఒరిస్సా శాసన సభ కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి అవసరమైతే తాము పోటీ చేయగలమని, ముఖ్యమంత్రి పదవినుంచి విరమించుకుంటున్న శ్రీ సదాశివ త్రిపాఠీ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శాసన సభ కాంగ్రెసు పార్టీ రేపు ఉదయం సమావేశమై నాయకుణ్ణి ఎన్నుకుంటుంది. ఆయనే శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు గా వ్యవహరిస్తారు.

—:o:—

జమ్మూ, మార్చి 4: జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రంలోని ఉధంపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి బ్రిగేడియర్ ఘన్సారాసింగ్ ఎన్నికయ్యారు.

గత ఆదివారంనాడు టి. నగర్, మద్రాసులో జరిగిన డి. ఎం. కె. పార్టీ సమావేశంలో శ్రీ అన్నాదురై ప్రసంగిస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో డి. ఎం. కె. ప్రముఖులు శ్రీయుతులు కరుణానిధి, మంత్రి అళగప్పలను కూడా చూడవచ్చు.

భారతకు అమెరికా ఆహార ధాన్యాలు

30 లక్షల టన్నుల సహాయం: తీర్మానంపై ఓటింగ్‌కు 9 న ప్రతినిధుల సభ సమావేశం

న్యూయార్క్, మార్చి 4—

భారత దేశానికి సహాయంగా 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పంపడానికి అధ్యక్షుడు జాన్సన్‌కు అధికారం ఇచ్చే తీర్మానంపై ఓటు చేయడానికి మార్చి 9వ తేదీన అమెరికా ప్రతినిధుల సభ సమావేశం జరుగుతుంది.

వ్యవసాయ సంఘం సభవారు తీర్మానాన్ని నిన్న సిఫారసుచేసి, చర్చతీసుకోవడంకోసం ప్రతినిధులసభకు పంపారు.

వీయెట్నాం, తదితర కమ్యూనిస్టు ప్రాంతాలలో 'కరవు' తదితర అమెరికన్ సంస్థలద్వారా పంపకం చేయడానికి ఆహారధాన్యాలను, ఆహార పదార్థాలను వౌకలకు ఎక్కించడానికి 250 లక్షల డాలర్ల వ్యయం చేయడానికికూడా ఈ తీర్మానం అధికారం ఇస్తున్నది.

ఇదే అంశంపై సెనేట్‌లో అమెరికా చేయదలచిన సహాయం ఇతర దేశాలు చేయదలచిన సహాయంతో ముడిపెట్టడం తొలగించాలని సెనెటర్ జార్జి మాక్‌గవర్న్ ప్రతిపాదించారు.

ఆహార సహాయం విషయంలో భారత దేశాన్ని దయాధర్మంకోరే దరఖాస్తుదారుగా అమెరికా కాంగ్రెసు చర్చలలో పోల్చడం జరిగింది.

తనకు తానుగా సహాయం చేసుకోవడానికి మ్యాడిఫీల్డ్ ఎక్కువగా కృషిచేయవలసి ఉంటుందని చర్చలలో డబ్ల్యు. ఆర్. కాజ్ చెప్పారు.

దయాధర్మంకోసం దరఖాస్తు చేసినవారి వలెగా భారతదేశాన్ని పోల్చారు.

తనకు తానుగా సహాయం చేసుకునే భారత ప్రయత్నాలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు.

మానవులకుగల తిండికొరతను ప్రయోజనాలకు పరికరాలు ఉపయోగిస్తున్నట్టు ఇతరదేశాలను తాను చేసే సహాయానికి పరిసమానంగా చేయమని అమెరికా కోరడం ఉన్నదని వోటింగర్ చెప్పారు.

తనకు తాను సహాయం చేసుకోని దేశానికి ఆహారసహాయం మనం చేయడం వ్యర్థమని శ్రీ కాజ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

తీర్మానంలోని పదజాలంపై చర్చ సందర్భంగా కొన్ని అభ్యంతరాలు వచ్చాయి.

30 లక్షల టన్నుకు అమెరికా అదిగమించగలదని తీర్మానం స్పష్టపరచాలని ఎల్లెండర్ కోరారు.

—:o:—

లోక్‌సభలో రైతు కార్మిక ప్రతినిధులు

న్యూఢిల్లీ, మార్చి 5: ఈ ఎన్నికలలో రైతు—కార్మిక నాయకులు పెక్కుమంది కొత్త లోకసభకు ఎన్నిక కావడంతో రైతులకు, కార్మికులకు సంబంధించిన సమస్యలు మరింత ప్రముఖంగా పార్లమెంటులో చర్చకు రాగలవని భావిస్తున్నారు.

శక్తివంతమైన మూడు అఖిలభారత కార్మిక సంఘాలు— అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, హిందూ మజ్దూర్ పంచాయత్, అఖిలభారత కిసాన్ సభల నాయకులు శ్రీయుతులు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, ఎస్. ఎ. డాంగే, జార్జి పెర్నాండజ్, ఎ. కె. గోపాలన్‌లు లోకసభ సభ్యులుగా ఎన్నికైనారు.

కేంద్ర కార్మిక మంత్రులుగా పనిచేసిన శ్రీ జగ్‌జీవన్‌రాం, శ్రీ గుల్జారీలాల్ నందా కూడా లోకసభకు ఎన్నికైనారు. పార్టీల వారీగా చూస్తే, వారితోపాటు కాంగ్రెసులో డాక్టర్ మేల్కోటే, జి. వెంకటస్వామి, ప్రొఫెసర్ భద్రే, కాశీనాథ్ పాండే ప్రభృతులు వున్నారు. అలాగే శ్రీ ఎస్. బానర్జి, ఎ. పి. శర్మ, అమరనాథ్ విద్యాలంకార్, శ్రీ పంజీవయ్య ప్రభృతుల వోటమి కాంగ్రెసుకు పెద్ద నష్టమని చెప్పవచ్చు.

ప్రతిపక్షాలలో ప్రభృత రైతు నాయకుడు, స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా వోడిపోయారు. ఇక ఎన్నికైన వారిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే, సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన శ్రీ ఫెర్నాండెజులు వున్నారు.

—:o:—

జాతీయ ప్రభుత్వం అవశ్యకత

శ్రీ శ్రీ ప్రకాశ్ వివరణ

కాన్పూర్, మార్చి 5 : మహారాష్ట్ర మాజీ గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, "జాతీయ ప్రభుత్వం" అవసరతను నొక్కి చెప్పారు.

మనలో ఉత్తమురాలయినవారు దేశాన్ని తెలివిగా, బాగా పరిపాలించడానికి ఇది అవకాశం కలిగిస్తుందని ఆయన అన్నారు.

పార్వతిక ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు వోటమిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రజలు మార్పును కోరుతున్నందు వల్లనే ఇది జరిగిందని తాను భావిస్తున్నానన్నారు.

—:o:—

వామపక్షాలతో కాంగ్రెసు పొత్తు

శ్రీ కె.డి. మాలవీయ సూచన

న్యూఢిల్లీ, మార్చి 5 : ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెసుపార్టీ, కమ్యూనిస్టు సంయుక్త సోషలిస్టుపార్టీలతోపాటు వామపక్షాలకు సహకారం పొందడానికి పొత్తు పెట్టుకోవాలని మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడొక ప్రకటనలో సూచించారు.

పోషణం పెరగకు పూనుకున్న కాంగ్రెసు, ఈ వామపక్షాల సహకారాన్ని అర్థించడానికి వెనుకాడనవసరం లేదని, ఈ సహకార కార్యాచరణకుతప్ప నిర్మాణాత్మక ఒప్పందం పురుడబోదని వామపక్షాలకు స్పష్టం చేయవచ్చునని ఆయన అన్నారు.

చైనాకు వ్యతిరేకంగా రష్యా పథకత ప్రచారం

సాంస్కృతిక విప్లవ గందరగోళం అవకాశంగా సోవియెట్ కృషి

మాస్కో, మార్చి 5 : సాంస్కృతిక విప్లవం వల్ల కలిగిన గందరగోళం అవకాశంగా రష్యా చైనా ప్రజలపై కోపం కలుగ చేసే ప్రచారాన్ని ప్రారంభించింది.

మార్చి మొదటి తేదీ నుంచి చైనాకు సంబంధించిన ప్రచార ప్రసారాలను మాస్కో ప్రారంభించిందని తూర్పు యూరోపియన్ వర్గాలు పేర్కొంటున్నారు.

చైనా రష్యా సరిహద్దులలో గల రష్యా పట్టణాలలో చైనీయులు, అల్ప సంఖ్యాక వర్గాలు భాషలలో ప్రచారం కొనసాగుతున్నది.

వ్యవసాయ ఉత్పత్తిని నిర్వీర్యం చేయడానికి యత్నించే వర్గ శత్రువులను అణచడానికి తూర్పు రాష్ట్రంలో చైనా సేనలను సమీకరించడం జరిగిందని హాంకాంగ్‌లో ఆన్‌స్వారి రేడియో ప్రసారంలో పేర్కొనడం జరిగింది.

(చైనా శత్రువులు తమ చైతన్యం తృప్తి చెందలేదని వ్యవసాయం రంగంపై తిరిగి దాడిని ప్రారంభించారని సాంస్కృతిక విప్లవాన్ని దెబ్బతీయడానికి ఈ విధంగా జరుగుతున్నదని ఆన్‌స్వారి సైనిక కమాండర్ యెన్‌పాంగ్ తన సేవలకు చెప్పారు)

ప్రసారాలలో చైనా విషయం ప్రస్తావిస్తున్నారు. సోవియెట్ మధ్య ఆసియాలో నివసిస్తున్న అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలు కొనసాగిస్తున్న సుఖజీవనం విషయం ప్రసారాలలో వొక్కి చెప్పడం జరిగింది.

సాంస్కృతిక విప్లవం ప్రారంభమైన వెంటనే నుంచి ఇక్కడ నిషేధించిన చైనా పాటకాలు మొదలయినవి ముస్లిందు ప్రసారాలలో వినిపించగలవని అనేక వర్గాల వారు విశ్వసిస్తున్నారు.

రష్యా కార్యక్రమాలకు అంతరాయం కలుగ చేయడానికి చైనా ప్రయత్నిస్తున్నట్టు ఇంత వరకు తెలియ లేదు.

చైనాలోని కొన్ని రాష్ట్రాలలో పరిస్థితి గందరగోళంగా ఉంది. నికియాంగ్‌రాష్ట్రంలో సాంస్కృతిక విప్లవం అధికారికంగా నిలుపుదల స్థాయికి చేరినట్టు మాస్కోలు గోచరిస్తున్నాయి. సిజియాన్ రాష్ట్ర వ్యవహారాల విషయంలో అధికారులు మవుపుల కొరకు సాగిస్తున్నారు. ఈ రాష్ట్రంలో అధికారం కోసం సంఘర్షణ పూర్తి కాలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

దెబ్బల బాధకు అనేక మంది రాష్ట్ర అధికారులు గురికాక తప్పడంలేదు. ఇలాంటి తర్కలు వస్తవని హెచ్చరికలు చేయడం జరిగినా ఇది తప్పడం లేదని ఇక్కడకు వస్తున్న రాష్ట్ర వార్తా పత్రికల సమసరించి తెలుస్తున్నది.

అమూనాకరమైన శబ్దాలను మిగిలించే పోలీసు రాష్ట్రపు వార్తా పత్రికలు ప్రచురిస్తాయి.

లీడర్లకు సంబంధించిన కొత్త విధానం మావో, ఆయన ముఖ్య అనుయాయులు ప్రచారం చేస్తున్నట్టు అధికార ప్రకటనలు పేర్కొన్నాయి.

మేయర్ల ఒప్పందం

హాంగ్‌కాంగ్, మార్చి 3—చైనాలో 6 నగరాల మేయరులు మావో సేటుంగ్ క్రాంతి ఉద్యమంనుంచి తప్పించుకోవడానికి ఒక ఒప్పందం చేసుకున్నారని స్టార్ పత్రిక నేడు వెల్లడించింది.

షాంగ్‌హై, కాంటన్, యూహాన్, హాన్, చుంగ్‌కింగ్, టాన్సాంగ్ నగరాల మేయరులు ఈ ఒప్పందం కుదుర్చుకొన్నారు. కాని షాంగ్ హై మేయరు సోవియెటుమద్దతు తెలుపుటం ద్వారా మావో అనుయాయులు ఎదురు దెబ్బ తీశారు.

అదిలో సోవియెటును జెరులు చేశారు కాని ప్రధాని చౌ—ఎన్—లై ఉత్తర్వుల ప్రకారం,ఆయనమద్దతుదారులు ఇందులోవుంటారు.

భారత సైనిక అకాడమీలో

రష్యాసర్వసేనాని సందర్శన

డెహ్రాడూన్, మార్చి 5 : స్వాతంత్రం రష్యా తొలిదశలో ఇక్కట్టుల నెదుర్కోవలసి వచ్చినప్పుడు ఆ దేశాన్ని సైనిక యువకులు రక్షించినట్లే, అవసరమైతే భారత దివంగత ప్రెసిడెంట్ యూ దేశ సైనిక ఆఫీసర్ కాడెట్లు స్టాలిన్‌గ్రాడ్‌లోగలవే తాము విశ్వసిస్తున్నానని సోవియట్ సర్వసేనాని మార్షల్ జుకరోవ్ నేడిక్కడ అన్నాడు.

ఇక్కడ మార్షల్ జుకరోవ్ భారత సైనిక అకాడమీలో ఆఫీసర్ కాడెట్లనుద్దేశించి మాట్లాడుతూ సైనికంగా అన్నాడు.

అకాడమీ కమాండెంట్ మేజర్ జనరల్ డి. కె. పాలిత్ మార్షల్‌కు స్వాగతం చెపుతూ, అకాడమీకి ఆయన రాక చారిత్రాత్మక సంఘటన అన్నారు.

ఆఫీసర్ కాడెట్లతో కలిసి యూనాకా మధ్యాహ్నం భోజనం చేశారు. అకాడమీకి శ్రీ జుకరోవ్ ఒక స్మృతిక్ సమూనాను బహూకరిస్తూ, సోవియట్ స్మృతిక్ సైనిక పరికరం కాదనీ, శాంతిప్రయోజనాలకే దనని రూపొందించారనీ చెప్పారు.

అంతకుముందు అకాడమిలిన్నిమార్షల్‌కు శ్రీ పాలిత్ బహూకరించారు.

మార్షల్ వెంట సోవియట్ సీనియర్ అధికారులుకూడా వచ్చారు. వీరంతా ఇక్కడి గూర్కా సైనిక శిక్షణ కేంద్రాన్ని కూడా సందర్శించారు.

ఈ కేంద్రానికి కొన్ని రాకెట్ల సమూనాలను సూపర్ సానిక్ సైటర్ విమానాల సమూనాలను మార్షల్ జుకరోవ్ బయాకరించారు. కేంద్రం గ్రంథాలయానికి ఆయన అనేక పుస్తకాలనుకూడ ఇచ్చారు.

శిక్షణా కేంద్రం తరపున ఒక జ్ఞాపికను మార్షల్‌కు కేంద్రం కమాండెంట్ కల్నల్ జమాల్ బహూకరించారు.

మార్షల్ వెంట వచ్చిన ఆయన సమీపబంధువు సైనికాధికార్ల సమీపబంధువులు విందు చేశారు. ఆ తర్వాత సోవియట్ సైనిక బృందం పూనా బయలుదేరి వెళ్లింది.

—:o:—

హెన్రీఆర్‌లూస్‌మృతి 'లైఫ్''టైమ్' పత్రికల సంపాదకుడు

పోయినిక్స్ (అరిజోనా), మార్చి 5— ప్రఖ్యాత పత్రికా రచయిత 'లైఫ్''టైమ్' పత్రికల అధినేత శ్రీ హెన్రీ ఆర్. లూస్ తమ 68వ యేట న్యూయార్కులో నిన్న నిక్కడి ఆసుపత్రిలో కన్నుమూశారు.

శ్రీ లూస్ శ్రద్ధగల వార్తా సంపాదకత్వం ఆయన 1964 నుంచి శ్రీ పాల్ డోవాన్‌కి అప్పగించారుకాని తమ మరణం వరకు డైరెక్టర్లబోర్డుకి చైర్‌మన్‌గా తానే వుంటూవచ్చారు.

శ్రీ లూస్ వార్తాపత్రికా రచయితగా మాతన శైలిని స్వాన్ని కొత్తపోకడని రూపొందించిన మహనీయుడు. వార్తా దానివెనుక కథకూడా కలిపి చెప్పే 'టైమ్' వారపత్రిక ''కథనాల'' యీయన అపూర్వసృష్టి.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, ఆయనకు చారిత్రక ప్రాదేశిక దృక్పథమూ, భావనాచతురత వున్నాయి. అక్షరాలతో పాటుకుల కాయన దేశం గురించి, అందులోని మహాజనస్థితి గురించి తెలియజెప్పే ప్రత్యేకమైన పరిశీలనలు మహా పత్రికా రచయిత అని జోహార్లు చెప్పారు.

ప్రాక్ పశ్చిమ అంతరిక్ష పరిశోధనల ఒప్పందం

అమెరికాలో భారత్ సంతకాలు

వాషింగ్టన్, మార్చి 4—

ప్రాక్ పశ్చిమ అంతరిక్ష పరిశోధనల ఒప్పందంపై భారతదేశం సహా దేశాంగ శాఖవారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిన్న సంతకం చేసింది,

ఈ ఒప్పందంపై ఆరు దేశాలు ఈ వరకే సంతకాలు చేశాయని సమాచార ప్రాతిపదికపై అందరకు అంతరిక్ష పరిశోధనలకు శాంతియుత సహకారానికి ఈ ఒప్పందం మాతిన మార్గాన్ని చూపుతున్నదని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ చెప్పారు

శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని అభివృద్ధి పరచే మార్గంలో పెద్ద అడుగులు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకునే దృష్ట్యా ప్రస్తుతం జెనీవాలో చర్చిస్తున్న అణ్వస్త్ర వ్యాప్తి నిషేధం ఒప్పందం ముసాయిదాలోని నిబంధనలను భారత దేశం పరిశీలిస్తుంది.

జనీవాలో ముసాయిదా ఒడంబడికను చర్చిస్తుండగా అమెరికా రష్యాల మధ్య ఒక వైపున, అమెరికా దని మిత్ర దేశాలమధ్య మరొక వైపున దవుత్య చర్చలు కొనసాగుతున్నాయని ఢిల్లీలోని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు..

అమెరికా రష్యాల మధ్య తగినంత అంగీకారం తమకు తెలిసి నంత వరకు కుదిరిందని అయినా ఇంకా ముఖ్యమైన విస్తృత మైన అంశాలపై విబేదాలు ఉన్నాయని అన్నారు.

18 రాజ్యాలు గల నిరాయుధీకరణ సమావేశానికి ఒప్పందం ముసాయిదాను సమర్పించడానికి మరి మూడు నాలుగు వారాలు పట్టవచ్చునన్నట్టుగా ఉందన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిషేధం విషయంలో అణ్వస్త్ర రాజ్యాలు, అణ్వస్త్ర నిరర్హతకు దారితీసే కొన్ని కట్టుబాట్లను వాటంతట అవే తీసుకోవలసిన్నది భారత వైఖరి అని అన్నారు. భద్రతా సమస్య కూడా ఉంది. అయితే ఈ ఒప్పందంలో ఆ విషయం ఎంత వరకు ఉంటుందో మాకు తెలియదు అని ఆ ప్రతినిధి అన్నారు..

భారత దేశం అణు బాంబులను తయారు చేయడం లేదు కాని శాంతి యుత ప్రయోజనాల కోసం అణుశక్తిని అభివృద్ధి పరచే మార్గంలో పెద్ద అడుగులు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకునే దృష్ట్యా ప్రస్తుతం జెనీవాలో చర్చిస్తున్న అణ్వస్త్ర వ్యాప్తి నిషేధం ఒప్పందం ముసాయిదాలోని నిబంధనలను భారత దేశం పరిశీలిస్తుంది.

జనీవాలో ముసాయిదా ఒడంబడికను చర్చిస్తుండగా అమెరికా రష్యాల మధ్య ఒక వైపున, అమెరికా దని మిత్ర దేశాలమధ్య మరొక వైపున దవుత్య చర్చలు కొనసాగుతున్నాయని ఢిల్లీలోని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు..

అమెరికా రష్యాల మధ్య తగినంత అంగీకారం తమకు తెలిసి నంత వరకు కుదిరిందని అయినా ఇంకా ముఖ్యమైన విస్తృత మైన అంశాలపై విబేదాలు ఉన్నాయని అన్నారు.

18 రాజ్యాలు గల నిరాయుధీకరణ సమావేశానికి ఒప్పందం ముసాయిదాను సమర్పించడానికి మరి మూడు నాలుగు వారాలు పట్టవచ్చునన్నట్టుగా ఉందన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిషేధం విషయంలో అణ్వస్త్ర రాజ్యాలు, అణ్వస్త్ర నిరర్హతకు దారితీసే కొన్ని కట్టుబాట్లను వాటంతట అవే తీసుకోవలసిన్నది భారత వైఖరి అని అన్నారు. భద్రతా సమస్య కూడా ఉంది. అయితే ఈ ఒప్పందంలో ఆ విషయం ఎంత వరకు ఉంటుందో మాకు తెలియదు అని ఆ ప్రతినిధి అన్నారు..

భారత్-పాక్‌లమధ్య విమాన సర్వీసు

పునరుద్ధరణకు కరాచీ సంసిద్ధత

కరాచీ, మార్చి 4— భారత్ అంగీకరిస్తే, ఆ దేశంలో విమాన సర్వీసు పునరుద్ధరణకు పాకిస్తాన్ సిద్ధంగా వున్నదని విదేశాలతో కార్యాలయం ప్రతినిధి ఒకరు ఇస్లామాబాద్‌లో నేడు తెలిపారు.

1965 లో భారత్—పాకిస్తాన్ సంఘర్షణ అనంతరం ఈ రెండు దేశాల మధ్య వైమానిక సంబంధాలు తెగిపోయినవి.

ఈ సంబంధాలను పునరుద్ధరించేందుకు గత ఏడాదిలో మాత్రప్రాయంగా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం విమాన సర్వీసుకు మాత్రమే సంబంధించి వున్నదని, ఇతర రవాణా సాధనాలకు సంబంధం లేదని ఆ ప్రతినిధి అన్నారు.

ఆయిల్ టాంకర్ బోల్తాపడి ఒకవ్యక్తి మృతి

రాజకోట, మార్చి 4—జమ్నాగర్ జిల్లాలోని కంబారియాకు 10 మైళ్ళ దూరంలో వున్న వద్ద గ్రామంవద్ద ఒక అయిలు లారీకారు తిరగబడిపోయి ఒకవ్యక్తి మరణించినట్లు, మరి పలుగురు గాయపడినట్లు ఇక్కడకు అందిన వార్తల్లో తెలుస్తున్నది. డ్రైవరుతో సహా గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

లోకసభలో రైతు కార్మ

తెల్ల వెంట్రుకలుండవు

పాగడడం మాకు ఇష్టంలేదు. కాని "హెయిర్ రేజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లదనమారి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభం పొందినవారు 1000పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Nath Ayurveda Bhawan (65
P. O. Katri Sarai (Gaya

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 18 (1966-67)

ఈ క్రింద వివరింపబడిన ఉద్యోగములకు వానికి ఎదురుగా తెలియున్న సంఖ్యమేరకు సరానని రిక్రూట్‌మెంటు ద్వారా నియమింపబడుటకై 30—3—1967 సా. 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్‌నందు అసిస్టెంటు సర్జనులు ... 526
2. ఆంధ్రప్రదేశ్ అనిమల్ హస్బెండరీ సర్వీస్‌నందు డిస్ట్రిక్టు వెటరినరీ ఆఫీసర్లు ... 3
3. ఆంధ్రప్రదేశ్ అనిమల్ హస్బెండరీసర్వీస్‌నందు, గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారము సూపరింటెండెంటు ... 1

అర్హతలు: అసిస్టెంట్ సర్జనులు:

(i) ప్రస్తుతము రాష్ట్రమునందు అసిలు పెండుష్ణ చట్టములకనుగుణముగా రిజిస్టర్డ్ ప్రాక్టీషనర్లుగా వుండవలెను. (ii) ఏదో యూనివర్సిటినుండిగాని పొందిన ఎం. బి. బి. ఎస్. డిగ్రి పొందియుండవలెను. (iii) (ఎ) రాష్ట్ర ప్రభుత్వముచే నియమింపబడిన సెలెక్షన్ బోర్డు వారిచే, హౌస్ సర్జన్స్ మరియు హౌస్ ఫిజీషియన్స్ పనిలో సర్జన్‌నబడి యుండవలెను. మరియు పాత రెగ్యులేషనుల ప్రకారము ఎం. బి. బి. యస్. డిగ్రి పొందియున్నయెడల 12 నెల కాలమున్నూ, కొత్త రెగ్యులేషనుల ప్రకారమైన 6 నెల కాలమున్నూ ఇండియాలోని లేక విదేశాలలోని హాస్పిటల్‌నందు హౌస్ సర్జన్, లేక హౌస్ ఫిజీషియను, లేకపోతే క్లినికల్ అసిస్టెంటుగా పనిచేసియుండవలెను. లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందలి మెడికల్ కాలేజీలో డెమాన్‌స్ట్రేటర్‌గా పనిచేసి యుండవలెను. (బి) చివరి ఎం.బి.బి.ఎస్. పరీక్ష అయిన తరువాత ఒక యేడాది వైద్యమునందు పనిచేసి వుండవలెను.

గమనిక: కోరబడిన హౌస్ సర్జన్ సర్వీస్ లేదా హౌస్ సర్జన్ కూడా దరఖాస్తు చేయవచ్చును.

డిస్ట్రిక్టు వెటరినరీ ఆఫీసర్లు: i) సెంట్రల్ యూనివర్సిటీ (గాంబ్రు) కమిషన్‌వారిచే గుర్తింపబడిన యూనివర్సిటీనుండి పొందిన బి. వి. ఎస్.సి డిగ్రీ, లేక ఇండియాలోని యే వెటరినరీ కాలేజీనుండి, డిగ్రీ లేక డిప్లొమా మరియు ఇంటర్మీడియేటు పరీక్ష అర్హత మరియు పైవుల్లో ఇంటర్మీడియేటుపరీక్ష లేక ప్రీప్రాథమిక్ కోర్సు అయిన తరువాత కనీసము 4 యేండ్ల కాలము వెటరినరీ విద్య పదివి యుండవలెను. మరియు (ii) వెటరినరీ మరియు అనిమల్ హస్బెండరీ సబ్జక్టులకు 20 నెల కాలము ఇండియన్ వెటరినరీ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ముక్తేశ్వర్—ఇజత్ నగర్‌నందు పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ పొందియుండవలెను. లేక సదరు ఇన్‌స్టిట్యూట్‌లో వెటరినరీ లేక అనిమల్‌హస్బెండ్రీ సబ్జక్టులందు ఒక యేడాది అకడమిక్ చదువు చదివి వుండవలెను.

గమనిక: పూర్తి అర్హతలు గలిగినట్టి తోటి అభ్యర్థులు రాకున్నయెడల యూనివర్సిటీ నుండిపొందిన బి. వి. ఎస్.సి. డిగ్రీలుగల అభ్యర్థుల విషయము ఆలోచింపబడును.

మూపరింటెండెంటు, గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారమ్సు— (1) గుర్తింపబడిన యూనివర్సిటీనుండి, జాతీయజీలో మొదటి లేక రెండవతరగతి బి. ఎస్‌సి (అనర్స్) లేక అగ్రికల్చర్‌లో బి. ఎస్‌సి డిగ్రీ లేక బి. వి. ఎస్.సి డిగ్రీ మరియు (II) కనీసము రెండు యేండ్ల కాలము జిల్లాపుల పెంపకము మరియు పాలకేంద్రములలో ప్రత్యేక శిక్షణ, మరియు అనుభవము.

వయస్సు: 1—7—1967 నాటికి (I) 18 యేండ్లకుపైన మరియు II (ఎ) అసిస్టెంటు సర్జను ఉద్యోగములకు 25 యేండ్లకు తక్కువగాను (బి) ఇతర ఉద్యోగములకు 30 యేండ్లకు తక్కువగా వుండవలెను. హెచ్చు వయోపరిమితి విషయంలో సడలింపు యివ్వబడిన వ్యక్తులు, మిగతావారు కమిషన్ వారి అభ్యర్థులకు ఇన్‌స్ట్రక్షన్స్: పగ్గాలలో వివరింపబడియున్నవి. ఫీజు చెల్లించవలసిన ఫీజు రు. 15. యుద్ధములో పని చేసినవారు (జి. ఎస్. ఏ. సైనికులతోసహా) మరియు షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల ఆదిమ నివాస తెగలకు చెందినవారు యీ ఫీజు చెల్లించక్కరలేదు. జీతము: అన్ని ఉద్యోగములకు రు.325-20—425-25—700. ఇతర వివరములు మరియు దరఖాస్తు ఫారము కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారినుండి ఉద్యోగపు పేరును తెలియజేస్తూ, అభ్యర్థనను పంపి పొందవచ్చును. ఆ అభ్యర్థనతోపాటు 28—1—67 లేదీనాటి లేక ఆ తర్వాత గాని పొందిన, లిస్టెంట్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ వారికి చెల్లించబడు నట్లుగా రు. 1/— స్టాంప్‌లతోనున్న సాధారణ పరిమాణపు కవరు మరియు 25 పైసలు స్టాంపు అంటించిన సంతత విరు నామాలేఖ 25 cm X 10 cm సైజుగల కవరును జతపర్చి పంపవలెను. సరిగా పూర్తి చేయని అభ్యర్థనలు పరిశీలింపబడవు.

13 మందితో కేరళ మంత్రివర్గం

నంబూద్రిపాద్ ప్రకటన: నేడే పదవీ స్వీకారం

తిరువేంద్రం, మార్చి 5 కేరళ మంత్రివర్గంలో 13 మంది మంత్రులు ఉంటారు ఈ మంత్రుల జాబితాను అతివాద కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేటి ఉదయం పది గంటలకు గవర్నర్ శ్రీ భగవాన్ సాహాకుసమర్పించారు.

గవర్నర్‌తో శ్రీ నంబూద్రిపాద్ పది నిమిషాలు చర్చించారు.

సచివాలయం ఆవరణలోని దర్బార్‌హాలులో రేపు మధ్యాహ్నం 3—30 గంటలకు మంత్రివర్గంచేత గవర్నర్ పదవీస్వీకారం చేయిస్తారు.

శ్రీ నంబూద్రిపాదు కాక మిగిలిన మంత్రులు శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్, (శ్రీ టి. వి. థామస్, (మితవాద కమ్యూ.) శ్రీమతి గౌరిధామస్, శ్రీ ఎం. కె. కృష్ణన్, శ్రీ ఇంబిచిబావా (అతివాద కమ్యూ.), శ్రీ సి. హెచ్. మహమ్మద్‌కోయ, శ్రీ అహ్మద్ కురిక్కల్ (ముస్లింలీగ్) శ్రీ పి ఆర్. కురూప్, శ్రీ పి. కె. కుంజు (ఎస్. ఎస్ పి.), శ్రీ టి. కె. దివాకరన్ (ఆర్. ఎస్. పి.), శ్రీ బి. వెల్లింగ్టన్ (కర్షక తొజిలాలి పార్టీ), శ్రీ సత్యన్ మంజరన్ (కేరళ సోషలిస్టు).

ఎస్ ఎస్ పి అధ్యక్షునికి సభాపతి పదవి

రాష్ట్ర ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ డి. దామోదరన్ పొట్టి సభాపతిగాను, ముస్లింలీగ్ అభ్యర్థి శ్రీ ఎం. ఉపాధ్యాయ ఉప సభాపతిగాను, ఎన్నిక కాగలరని యునైటెడ్ ఫ్రంట్ వర్గాలద్వారా తెలుస్తోంది.

ఈ ఫ్రంటులోని ఎడు పార్టీలు ఒప్పందం ప్రకారం సభాపతిగా ఎస్. ఎస్. పి., ఉపసభాపతిగా ముస్లింలీగ్ అభ్యర్థులు ఎన్నిక కావలసిఉంది.

రెండున్నర ఏళ్ల అనంతరం సభాపతి పదవి మితవాద కమ్యూనిస్టులకు వస్తుంది.

—— o:o ——

గుజరాత్‌లో కొత్త మంత్రివర్గం

రాజభవన్ ప్రమాణ స్వీకారం

అహ్మదాబాద్, మార్చి 5: శ్రీ హితేంద్ర దేశాయ్ నాయకత్వాన గల గుజరాత్ కొత్త మంత్రివర్గం నేడు రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేసింది. ఈ మంత్రి వర్గంలో 14 మంది మంత్రులు ఉన్నారు.

రాజభవన్‌లో ప్రత్యేకంగా నిర్మించబడిన షామియానాలో గవర్నర్ శ్రీ నిత్యానంద్ కనుంగో మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

సరోక ఉపమంత్రిని ఇద్దరు పార్లమెంటరీ కార్యదర్శులను తర్వాత నియమిస్తారు. ఎవరెవరికి ఏ పోర్టుపోలియో ఇచ్చినదీ కూడా తర్వాతనే ప్రకటిస్తారు.

'రాజ్యాంగం సవరణ పద్ధతులు ఏవి?'

సుప్రీం కోర్టును అడిగి తెలుసుకోవాలని రాష్ట్రపతికి ఎన్. సి. ఛటర్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 5: ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు ప్రాథమిక సత్వాలను ఏ విధంగా సవరించాలో ఆ పద్ధతులను స్పష్టంగా సుప్రీం కోర్టు తెలియ పరచాలన్న విషయమై రాష్ట్రపతి తీవ్రంగా పరిశీలించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీ నిన్న నాటి లేఖలో విజ్ఞప్తి చేశారు.

సుప్రీం కోర్టు ఈ ముఖ్యమైన సమస్యకు సమాధానం చెప్పనట్లుగా కనిపిస్తున్నదని మదిం సర్వసత్తాక ప్రజాస్వామ్యం రిపబ్లిక్‌గా మనగలగాలంటే సుప్రీం కోర్టు నిర్దిష్టమైన సమాధానం ఇవ్వవలసి ఉంటుందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని సవరించి అయినా ప్రాథమిక సత్వాలను తొలగించడం, లేదా తగ్గించడానికి గాని పార్లమెంటుకు అధికారం లేదని ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునస్కరించుకుని శ్రీ చటర్జీపై లేఖ వ్రాశారు.

368వ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగాన్ని సవరించే హక్కు పార్లమెంటుకు కలదని ఈ హక్కును సుప్రీం కోర్టు ఏ విధంగా పరిమితం చేయగలదని ఆయన తన లేఖలో ప్రశ్నించారు.

అత్యవసర పరిస్థితిని ఎత్తివేసిన తర్వాత రాజ్యాంగానికి ఏవైనా సవరణలు చేయవలసిన అవసర మేర్పడితే సుప్రీం కోర్టు నిర్ణయం ఆటంకంగా ఉన్నదని ఆయన తెలిపారు.

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు న్యాయశాస్త్ర సమ్మతమైనదిగానే పరిగణించినప్పటికీ పార్లమెంటు అధికారం లేనిది కాగలదన్నారు.

దీన్ని బట్టి, అత్యవసర పరిస్థితిని ప్రభుత్వం కొనసాగించాలని చూస్తున్నట్లు కనబడుతున్నదని తెలిపారు. అత్యవసర పరిస్థితిని వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు.

—— o:o ——

మధ్య ప్రదేశ్ మంత్రివర్గం

కొన్ని శాఖలు ఆగస్టులో పూర్తి: మిశ్రా వెల్లడి

భోపాల్, మార్చి 4: మంత్రివర్గంలో ప్రస్తుతానికి కొన్ని ఖాళీలను ఉంచి, ఆగస్టులో ఏర్పాటయ్యే శాసన మండలి నుంచి ఆ స్థానాలను భర్తీ చేయగలమని మధ్య ప్రదేశ్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ డి. పి. మిశ్రా చెప్పారు.

ఈ ఎన్నిక అనంతరం ఆయన పార్టీ సభ్యులకు కృతజ్ఞత తెలుపుతూ, తమ జీవిత శేషాన్ని రాష్ట్ర సేవకు అంకితం చేయాలని నిర్ణయించుకోవాలన్నట్లు ప్రకటించారు. దీనితో ఆయన కేంద్ర మంత్రి వర్గంలో చేరగలరన్న వూహాగానాలకు తాత్కాలికంగా తెరపడిపోయింది.

కాంగ్రెసుకు మెజారిటీ లేక, అధిక సంఖ్యాబలం ఉండి మంత్రి వర్గాలను ఏర్పాటు చేయని రాష్ట్రాలలో ప్రతిసన్నివేశాలలో ఏర్పడే మిశ్రమ మంత్రి వర్గాలు ఆరు నెలల్లో పడిపోగలవని, విభిన్న భావాలు గల పార్టీల మిశ్రమ ప్రభుత్వ నిరాదరణ ఎన్నికల తర్వాత వచ్చిన కొత్త పరిణామమనీ అన్నారు.

హిందీ భాషా రాష్ట్రాలలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే కాంగ్రెస్ తిరిగి అధికారంలోనికి వచ్చిందన్నారు.

చైనా సరిహద్దుల్లోకి అమెరికన్ నౌకలు

గగనతలంపై కూడా ఉలంఘన: వాషింగ్‌టన్‌పై పెకింగ్ ఆరోపణ

పీకింగ్, మార్చి 5

చైనా సరిహద్దు జలాలలోనికి మూడు అమెరికా యుద్ధ నౌకలు అక్రమ ప్రవేశం చేసినట్లు పీకింగ్ నిన్న ఆరోపించింది.

ఇన్ని అక్రమ ప్రవేశం చేసిన మూడు యుద్ధ నౌకలలోను రెండు వ్యాంగ్‌తుంగ్ రాష్ట్రంలోని పింగ్పెంగ్ ద్వీపసమూహాలలోనికి అక్రమ ప్రవేశం చేశాయని, మరొక యుద్ధ నౌక హైనాన్ జిల్లాలో ప్రవేశించిందని చైనా ఆరోపించింది.

ఇది ఇటీవల ఉత్తర అమెరికా విమానాలు చైనా భూభాగంపైకి అక్రమంగా ప్రవేశం చేశాయని చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

రెండు అమెరికా సైనిక విమానాలు వ్యాంగ్‌తుంగ్ రాష్ట్రంలోని పింగ్పెంగ్ ద్వీపంపై చైనా గగనతలం పైన అక్రమంగా పరిభ్రమించాయని చైనా ఆరోపించింది.

ఈ విమానాలకు ప్రత్యుత్తరంగా చైనా సైనిక ప్రతినిధికి సమాచారం తెలియచేయడం అవసరమైంది. దీనితో చైనా 427 సార్లు యుద్ధ విమానాలు మరియు ఇతర విమానాలు పంపించినట్లు అమెరికన్ అధికారులు ఆరోపించారు.

విజయవాడలో అగ్నిప్రమాదం

ఒక గుడిసె దగ్ధం

విజయవాడ, మార్చి 5: ఇక్కడ సత్యనారాయణపురంలో శ్రీ పేట్టేస్టేషన్ వద్ద నేటి మధ్యాహ్నం ఒక పూరింటికి నిప్పంటుకొని తగులబడిపోయింది. అగ్నిప్రమాదం వారు వెంటనే వెళ్ళారు. అయితే మంటలు ప్రక్కల పూళ్ళ జనం ప్రోగయి అర్పుటకే వంటలను అర్పివేశారు. విజయవాడలో చేసవి అప్పుడే ప్రవేశించినట్లున్నది. ఈదురుగాలులు, తీక్షణమైన ఎండ మందు వేసిని పరిపిస్తున్నాయి.

కలకత్తా, మార్చి 5: బీహార్‌లో కాంగ్రెసేతర మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిందని ఇక్కడ ఆదివారం ఉదయం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాదసిన్హాకు ఫోను చేసి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తన అభినందనలు తెలిపారు.

పంజాబ్‌లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు

లూడియానా, మార్చి 5: పంజాబ్ విధాన సభకు ఎన్నికైన ప్రతిపక్ష సభ్యులు, ఆరుగురు ఇండిపెండెంట్లు కలసి నిన్న ఖన్నాలో జరిపిన సమావేశంలో 'పీపుల్స్ యునైటెడ్ ఫ్రంట్' అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు.

ఎస్.జి.పి.సి. అధ్యక్షుడు సంత్‌చనాన్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈయన పంజాబ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి. ఈ కొత్త పార్టీ నాయకుడుగా రాగ్దేవ్‌సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ సమావేశానికి జనసంఘం, అకాలీదళ్‌కు చెందిన రెండు పార్టీలు. అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు, రిపబ్లికన్ పార్టీ, ఎస్. ఎస్ పి. ప్రతినిధులు, ఆరుగురు ఇండిపెండెంట్లు హాజరైనారు.

సమావేశం జరిగిన హాలుకు ప్రక్కనేవున్న గదిలో సంత్‌పతేసింగ్‌వుండి తగు సలహాలు ఇచ్చారు.

గుర్నామ్‌సింగ్ పేరును లచ్మన్‌సింగ్‌గిల్ (సంత్‌సమాజు) ప్రతిపాదించగా, బర్దేవ్‌సింగ్ (జనసంఘం) బలపరిచారు.

తమ కాంగ్రెసేతర మంత్రివర్గం అమలు పరచే 11 సూత్రాల కార్యక్రమాన్ని గుర్నామ్ సింగ్ ప్రకటించారు.

పంజాబ్ రాష్ట్రం పటిష్టం కావడానికి సక్రమమైన, సమర్థమైన పరిపాలన వుండేటట్టు చర్యలు గైకొనాలని ఉన్నతస్థానాలలో ఉన్నవారిపై వచ్చిన అవినీతి ఆరోపణలను గురించి దర్యాప్తు జరపాలని, అయిదెకరాల వరకు భూమిగల రైతుల పన్నులు రద్దుచేయాలని, రైతులకు హెచ్చు సౌకర్యాలు కలిగించడంద్వారా అధికోత్పత్తికి తీవ్ర కృషి చేయాలని, పట్టణ ప్రాంతాల ప్రజల సంక్షేమానికి, షెడ్యూల్డు కులాలు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి తగు చర్యలు గైకొనాలని, సాగుకులయకైన మిగులు భూమిని భూమిలేని రైతులకు పంపిణీ చేయాలని, ప్రభుత్వోద్యోగుల జీతనాతాలు మెరుగుపరచాలని, పనివారి వేతనాలు జీవన పరిస్థితులు మెరుగుపరచాలని, ధరలు అదుపు చేయాలని పై కార్యక్రమంలో పేర్కొన్నారు.

పీపుల్సు యునైటెడ్ ఫ్రంట్‌లో 53 మంది శాసన సభ్యులుకలరని శ్రీ గుర్నామ్ సింగ్ ప్రకటించారు.

పాలవిక్రయానికి మండలాల పద్ధతి

సేకరణ కేంద్రాలకే విధిగా అమ్మకాలు: శ్రీ ప్రభాకరరావు నాయుడు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గుడ్లవల్లేరు, మార్చి 5:

ఆంధ్రదేశం లోటు రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేస్తున్నట్లుగానే యికముందు ఇతర ప్రాంతాలకు పాలు పాలతో తయారుచేసిన ఇతర పదార్థాలు కూడా సరఫరా చేయవచ్చునని ఈరోజు విదేయం యిక్కడి పాలశీతల కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆంధ్ర ప్రభుత్వ పాల కమిషనరు శ్రీ ప్రభాకరరావు ప్రకటించారు అప్పుడు విజయవాడ పాలప్రాజెక్టు ప్రధాన సరఫరా కేంద్రంగా రూపొందగలదని ఆయన స్పష్టంచేశారు.

గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం మొదలగు జిల్లాలలో చిన్న చిన్న కేంద్రాలద్వారా పాలు ఎక్కడ ఉత్పత్తి అయితే అక్కడ సేకరించి విజయవాడ పాల ప్రాజెక్టుకు అందచేస్తారని, అక్కడ ఆ పాలను వాటినుండి తయారు చేసే పాలపొడి, నెయ్యి మొదలగు పదార్థాలను అవసరమైన యితర ప్రాంతాలకు సరఫరా చేయటం జరుగుతుందని అని వివరం చేశారు. ఈ పథకం జయప్రదం కావడానికి జెంగాలు, పంజాబులో వలెనే ఆంధ్రప్రదేశ్‌లో మండల పద్ధతిని, ఆ మండలంలో ఉత్పత్తి అయే పాలంతా అక్కడ పాలసేకరణ కేంద్రాలకే అమ్మవలసినట్లు ఉత్తర్వులు త్వరలోనే జారీ కాగలవు అని ఆయన ప్రకటించారు.

ఈ పద్ధతివలన పాలఉత్పత్తిదారులు పాలు సమృద్ధిగా లభ్యమయే కాలంలో ప్రాజెక్టుకు అమ్మి పాలు దొరకనట్టి వేసవి కాలంలో యితర ధరా అమ్ముకో వచ్చిన పిలుపునిచ్చి, ఎంతోకాలం సంవత్సరం అంతా పాల ఉత్పత్తి మీద ఆధారపడేవారి జీవిత విధానం తెలుసుకోవచ్చిన పిలుపునిచ్చారని తెలియచేశారు.

ఇటీవల లక్నోలో జరిగిన అఖిల భారత పశు వేళ పదిరాలను వివరం చేస్తూ జీవన వ్యయానికి, పాల గిట్టుబాటు రేటు నిర్ణయం చేయటానికి, ప్రభుత్వం రేటు నిర్ణయం చేయనంతవరకు పశువుల పెంపకం దారులు పశువుల పెంపకం పరిశోధనా సంస్థవారు రు 70,000 లు శాంక్షన్ చేశారు అన్నారు.

కృష్ణా జిల్లాలో ఏర్పాటు కాబడ్డ నాలుగు శీతల కేంద్రాలలో ఒక్కొక్క కేంద్రం ద్వారా ముదటిదశలో 10000 లీటర్ల పాలు సేకరించి రెండవదశలో 20000 లీటరు సేకరించాని అంచనా వేయబడినదని యింతకు ఒకవేళ తగినా గుంటు రూపంటే యితర జిల్లాలలో మిగిలిన కేంద్రాలు ఏర్పాటు చేసి పాలు సేకరించగలం అని వివరించారు.

ఈ సభకు వేళకి శ్రీ పర్వతనేని వెంకటరమణ (పెనమలూరు నియోజకవర్గం, కృష్ణాజిల్లా) పశుసంవర్ధక శాఖ పశుసంపదాభివృద్ధి పథకం అధ్యక్షత వహించారు. నెల్లూరు పశువుల సంత అండ్ గ్రామ అభివృద్ధి సంఘం తరఫున శ్రీ పాటూరి రంగారావు పాలకమిషనరు స్వాగత పత్రం సమర్పించారు. అందులో "ఈ ప్రాజెక్టు పట్ల రైతాంగానికి ఎంతో ఆసక్తి ఉన్నా, ప్రాజెక్టు వారు పాలకు నిర్ణయించిన రేట్లు పశుపోషకులకి గిట్టుబాటు కావటం లేదు. అందువల్ల పశుపోషణ పరిశ్రమ అభివృద్ధి అయి పాలప్రాజెక్టు జయప్రదం కావాలంటే ఉత్పత్తిదారులకి సక్రమ రేటు యిచ్చి ప్రతిబంధకాలను తొలగించాలి" అని పేర్కొన్నారు పాలప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు శ్రీ కె. కృష్ణరావు పాలకేంద్రాల నివేదిక సమర్పించారు.

ఈ సందర్భములో తయారు చేసిన ప్రత్యేక సంచికను శ్రీమతి ప్రభాకరరావు, (శ్రీమతి లక్ష్మీనారాయణమ్మ) విడుదలచేశారు.

విక్రయశాల మేనేజరు శ్రీ ఎం. అహిబలశాస్త్రి యీ ప్రాజెక్టు ఉత్పత్తిదారుకు, వినియోగదారుకు సౌలభ్యంగా వుండి అధికంగా ఉత్పత్తి అయే పాలను లోటు ప్రాంతాలకు సరఫరా చేసి ఉత్పత్తిదారుకు మార్కెటు ఏర్పాటు చేస్తున్నారని వివరం చేశారు.

అసిస్టెంటు ఇంజినీయరు శ్రీ ఓ. సర్వేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

శ్రీ ప్రభాకరరావు తమ ప్రసంగంలో విజయవాడలోని ఫ్యాక్టరీ యీ సంవత్సరం పూర్తి కాగలదని, అలాగే ఎటుడా ఉత్పత్తి ఫ్యాక్టరీలో పశువుదాణా దెబ్బతిన్న పడ్డీలతో కలసి తయారు చేయవచ్చు అని వివరం చేశారు.

కేరళలో క్రమంగా మద్యపానం నిషేధం రద్దు

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన: సాలీనా రు 60 కోట్లు అదనపు ఆదాయం అంచనా

తిరువేంద్రం, మార్చి 4:

మద్యపాన నిషేధ నిబంధనలను సడలించి, క్రమంగా దీనిని పూర్తిగా రద్దుచేయడం కేరళ ప్రభుత్వం తీసికొనే తొలి దర్యలలో ఒకటి కాగలదని తెలుస్తోంది.

వివిధోద్యోగదర్శకు పర్మిట్లను యిచ్చే విధానాన్ని సౌలభ్యం చేయడం, టోకుమద్యం షాపులను ఎక్కువ చేయడం తలపెట్టారు. విదేశీ మద్యపానీయాలు అమ్మే ప్రత్యేక షాపులను కొన్నింటిని వెంకొల్పాలని కూడా ఒక ప్రతిపాదన ఉంది.

మద్యపాన నిషేధాన్ని రద్దు చేయడం వల్ల సాలీనా సుమారు రు 60 కోట్లు అదనపు ఆదాయం రాగలదని అంచనా.

రాష్ట్రంలోని 55 తాలూకాలలోను ప్రస్తుతం 27 తాలూకాలలో మద్యపాన నిషేధం అమలులో ఉంది.

30 వేల ఎకరాల భూమి కౌలు: పాత ఉత్తర్వు రద్దు

కాలికట్: ఉత్తర మలబార్‌లోని కొట్టియూర్ దేవస్థానం చెందిన 30 వేల ఎకరాల భూమిని నాయర్ సేవా సంఘానికి దీర్ఘకాలిక కౌలుకు యిస్తూ, మతాదాయ దేవాదాయ బోర్డు యిదివరలో జారీ చేసిన ఉత్తర్వును కేరళ ప్రభుత్వం రద్దు చేసింది.

ఈ విషయాన్ని కొట్టియూర్ పెరుమాల్ సేవా సంఘం ప్రకటిస్తూ, యీ ప్రభుత్వ ఉత్తర్వు తమకు అందినట్లు తెలిపారు. మద్రాసుకు మతాదాయ దేవాదాయ చట్టంలోని 99వ సెక్షన్ క్రింద గల అధికారాన్ని బట్టి ప్రభుత్వం పాతఉత్తర్వును రద్దు చేసింది.

ఆ భూముల కౌలాయింపుకు వ్యతిరేకంగా సేవా సంఘంతో సహా అనేక సంస్థలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపాయి. ఆ భూములను నాయర్ సేవా సంఘానికి నామమాత్రపు అద్దెలపై 99 ఏళ్లపాటు కౌలుకు యిచ్చారు.

—— o:o ——

శ్రీ మనూభాయ్‌షా ఉప ఎన్నికద్వారా లోక్‌సభకు వచ్చే సూచన

న్యూఢిల్లీ, మార్చి 4: గుజరాత్‌లో భావనగర్ నుంచి లోక్‌సభకు, శాసనసభకు ఎన్నికైన శ్రీ జస్వంత్‌మెహతా లోక్‌సభకు రాజీనామా చేస్తున్నారు. ఆయన నేడు ప్రధానిని, శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, రక్షణ శాఖలో మంత్రి శ్రీ పాటిని కలుసున్నారు. భావనగర్ నుంచి శ్రీ మనూభాయ్‌షాను ఎన్నిక చేయించే విషయం వీరు చర్చించినట్లు తెలుస్తున్నది. శ్రీ మనూభాయ్‌షా జామ్‌నగర్ సీటులో పోటీచేసి వోడిపోయారు.

మధ్యప్రదేశ్ నుంచి శ్రీ పాటిల్ పోటీ?

న్యూఢిల్లీ, మార్చి 4 — మధ్య ప్రదేశ్‌లోని గునా లోక్‌సభ నియోజకవర్గం నుంచి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను ఎన్నిక చేయించే యోచనలు జరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది. గ్వాలియర్ రాజమాత శ్రీమతి విజయరాజే సింధియా ఈ ప్రయత్నాలు చేయడం గమనార్హం.

గ్వాలియర్ రాజమాత గునా లోక్‌సభ సీటుకు, కరెరా అసెంబ్లీ సీటుకు ఎన్నికైనారు. ఇందులో లోక్‌సభ సీటుకు రాజీనామా చేసి, శ్రీ పాటిల్‌ను ఆ సీటులో హెచ్చు మెజారిటీతో ఎన్నిక చేయించగలనని ఆమె నూచించినట్టు తెలుస్తున్నారు.

సోఫియా, మార్చి 4: చైనా కమ్యూనిస్టు పార్టీ స్థానికులలో ఒకరైన 81 సంవత్సరాల తుంగ్ పింగ్ పై కూడా రెడ్ గార్డులు విమర్శకధ్వజం ఎత్తారని బల్గేరియా వార్తా సంస్థ వెల్లడి చేసింది. స్టీలింగ్ ఉప ప్రధాని, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు.

షెల్: SHELL
• ఎంఎక్స్
• ఆల్ ఎక్స్
• డెల్ఎక్స్
మరల పరీక్ష దొరకునని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.
మీ అవసరములకు వెంటనే సంప్రదించండి
రాజ్ సన్స్
బందరురోడ్, విజయవాడ, 3478
స్టేషన్‌రోడ్, గుంటూరు, ఫోన్ 387

ఎస్ట్రెలా బ్యాటరీస్
అధికశక్తి, అధిక ఉపయుక్తం
112 ESTRELA BRIGHT LIGHT LONG LIFE
ESTRELA BATTERIES LTD BOMBAY 19
ఇప్పుడు అతి సులభంగా లభించుచున్నవి

లిక్విడ్ గృహములకు, హోటళ్ళకు పొగరాకుండా ఉపయోగపడే పొగ్గు,
LECO
శక్తివంతముగల గృహసంబంధమైన పొగ్గు
నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలి.
FDS NLC 723 TE

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులోనిమిజరుగబోవునదిన్నీ, మీవర్తమానరీతి నిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒకపుష్పకారు పై వర మీకు ఇష్టమగు ఒక పుష్పంపేరుమ్మా, మీరుత్పాయ తేదీ, వేళవివరములుమ్మా, పరిణామ్ చిరునామాయుమ్మా వెంటనే వ్రాసివంపండి. జ్యోతిశాస్త్రములోని రహస్యగణితముమూలంగా మేము గుణించి మీరు కార్యవానినతెది లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార ము, ఏ వ్యవహారములో మీకు జయములుకలుగునో, ఉద్యోగం విషయంలో సంచివెడ ల, సూర్యులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధిని క్షేమములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభం మొదలగువానివివరించబడ్డాయి. గా మాసవారీగా వాసి రు. 1—25 పైసలకు మాత్రమే వి.పి.గా పంపగలం. (వి.పి. ఖర్చులు వేరు). దుష (గ్రహములెవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పై కమ్మ వాపస చేయబడును. ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DEVDUTT SHASTRI RAJ JYOTISHI
(A P. M.) Post Box No. 86 JULLUNDUR CITY

టాటా ఎగ్రికో పనిముట్లు మీ శ్రేష్టమైన బేరము